
శుక్రవారం 08.05.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 16 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00




సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తోంది. ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తోంది. కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతో పెట్టుబడులు పెరుగుతుండగా, వాటి క్రెడిట్‌ను జగన్ తీసుకునే అనైతిక ప్రయత్నం చేస్తున్నారు.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**

# నిరుద్యోగ యువత భవితకు ఎమ్మెల్సీ ఆలపాటి భరోసా







## కేంద్ర ప్రభుత్వ శాఖలు మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగాల కోసం జరుగు పోటీ పరీక్షలకు

Online Entrance Exam
**REGISTER NOW**

## Free Training for SKILL DEVELOPMENT

## "ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ"

[ఇంటర్, డిగ్రీ ఆపైన చదివినవారు అర్హులు]

**BATCH-II**

ప్రవేశ పరీక్ష కొరకు అభ్యర్థులు పైనున్న QR Code ను Scan చేసి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.

సమాచారం కొరకు:
73374 59888
95536 81118

**రిజిస్ట్రేషన్లు:**
**05-05-2026 నుండి**

**ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష :**
**10-05-2026**

**శిక్షణ ప్రారంభం:**
**13-05-2026**

**శిక్షణా స్థలము:**
HDFC బ్యాంక్ ప్రక్కన
లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు,



**ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, MLC**
Krishna & Guntur Graduates Constituency
Ex.Minister for Technical Education, A.P.

# నేను కాదు... మనం



(మొదటి పేజీ తరువాయి)

అన్నమయ్య జిల్లా కలెక్టరే దీనికి ఉదాహరణ. బెస్ట్ పాలసీల అమల్లో కలెక్టర్లు పోటీలు పడాలి. రాష్ట్ర స్థాయిలో కలెక్టర్లకు పోటీ పెట్టినట్టే... జిల్లా స్థాయిలో నియోజకవర్గాల మధ్య పోటీ పెట్టండి. ఫీల్డ్ లెవల్ ఆఫీసర్లకు చాలా అనుభవం ఉంటుంది.. వాళ్ల దగ్గర చాలా సమాచారం ఉంటుంది. క్షేత్ర స్థాయి అధికారులను సమర్థంగా వినియోగించుకుంటే అభివృద్ధి వేగంగా జరుగుతుంది.. సంక్షేమం చక్కగా అందుతుంది... వినూత్నమైన ఆలోచనలను అమలు చేసేందుకు అవకాశం దక్కుతుంది. సూర్యలంక, మంగినపూడి, విశాఖ, శ్రీకాకుళం, మైపాడు తదితర ప్రాంతాల్లో బీచ్ ఫ్రంట్లు అభివృద్ధి చేస్తే స్థానికులకు అవకాశాలు పెరుగుతాయి. కొత్త జాతీయ రహదారులు కొత్త అవకాశాల్ని సృష్టిస్తాయి... లాజిస్టిక్స్ హబ్ లను ఏర్పాటు చేసుకోవచ్చు... టౌన్ షిప్ లను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. విజన్ యూనిట్లను జిల్లా కలెక్టర్లు సమర్థంగా వినియోగించుకోవాలి. గతంలో పెద్ద జిల్లాల్లో 21 నియోజకవర్గాలను పర్యవేక్షించాల్సి వచ్చేది. కలెక్టర్లు జిల్లా పర్యటనకు వెళ్తే ప్రయాణానికే ఓ పూట పట్టేది. ఇప్పుడు ప్రతీ జిల్లా కలెక్టర్ పరిధిలో కేవలం 7 అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయి. గతంతో పోల్చుకుంటే టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. గతానికంటే మెరుగైన పనితీరు కనబర్చడానికి... అభివృద్ధి చేయడానికి, సంక్షేమం అందించడానికి ఇప్పుడు కలెక్టర్లకు అవకాశాలు ఎక్కువ."అని సీఎం వివరించారు.

# ప్రతి నీటి బొట్టుకూ భద్రత..



(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ, ప్రతి రంగానికి నీటి భద్రత కల్పించడమే ఈ బృహత్తర కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నదుల అనుసంధానం ద్వారా అన్ని ప్రాంతాలకు సమానంగా నీరు పంచడంతో పాటు తాగునీరు, పారిశ్రామిక, మరియు వ్యవసాయ అవసరాలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన వివరించారు. అలాగే సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు నీరందించాలని, భూగర్భ జలాలను వర్షాకాలానికి ముందు 3 మీటర్లు,వర్షాకాలం తర్వాత 6 మీటర్ల లోతులో ఉండేలా చూసుకోవాలని, నీటిని పొదుపుగా వాడుకోవడానికి ఆధునిక సాంకేతికతను వినియోగించాలని సూచించారు.

రాబోయే వర్షాకాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కావడమే కాకుండా, వర్షాలు కాస్త ఆలస్యంగా వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్నట్లు ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో భూగర్భ జలాల పరిస్థితి ఆందోళనకరంగా మారుతోందని, సుమారు 5,697 గ్రామాల్లో నీటి మట్టం 8 మీటర్ల కన్నా కిందకు, 8,503 గ్రామాల్లో 6 మీటర్ల కన్నా అట్టడుగుకు పడిపోయిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ తదితర ప్రాంతాల్లో ఎండాకాలం వల్ల ఈ నీటి ఎద్దడి మరింతగా పెరిగే ప్రమాదం ఉన్నందున, తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించడం, సూక్ష్మ సేద్యం (మైక్రో ఇరిగేషన్) వాడకాన్ని పెంచడం, బోరు బావుల తవ్వకాలను నియంత్రించడం చాలా అవసరమన్నారు.

ఈ సమస్యను అధిగమించడానికి టెక్నాలజీతో పాటు ప్రజల భాగస్వామ్యాన్ని జోడిస్తూ 'జలధార – జలహారతి' అనే అద్భుతమైన కార్యక్రమాన్ని తీసుకువచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఎవేర్, ఏపీడ్రిమ్స్ లాంటి టెక్నాలజీల సాయంతో సగం కంటే తక్కువ నీరున్న చెరువులను, ఎండిపోయిన చెరువులను గుర్తించి, గ్రామ పెద్దల భాగస్వామ్యంతో వాటిని నింపేందుకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఇందులో భాగంగా ఫీడర్ కాలువల్లో పూడిక తీయడం, చెరువులను దగ్గర్లోని వాగులతో అనుసంధానం చేయడం, తూములకు మరమ్మతులు చేయడం లాంటి పనులను వెంటనే చేపట్టాలన్నారు.

ప్రతి మండలానికి ఒక ప్రత్యేక ఏఈఈ ని 'మండల జలధార ఏఈఈ'గా నియమించి ఈ పనులన్నీ పర్యవేక్షించేలా రాష్ట్రస్థాయిలో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ పనుల అమలులో అన్నమయ్య జిల్లా అనుసరిస్తున్న విధానం ఎంతో ఆదర్శంగా ఉందని ఆయన కొనియాడారు. ఆ జిల్లాలో నీరు ఎక్కువగా ఉన్న ప్రాంతాల నుంచి నీరు లేని ప్రాంతాలకు అనుసంధానం చేయడం, చెరువులను పై నుంచి కిందకు శాస్త్రీయంగా కలుపుకుంటూ వెళ్లడం, పనులకు తగ్గట్లుగా యంత్రాలను వాడుకోవడం వంటి పద్ధతులు ఇతర జిల్లాలకు ఆదర్శమన్నారు.

ఈ 'జలధార' ప్రాజెక్టును విజయవంతం చేయడానికి కేవలం ఒక్క శాఖకే పరిమితం కాకుండా, జలవనరుల శాఖ పరిధిలోని 38,599 చెరువులు, మున్సిపల్ శాఖ పరిధిలోని 194 నీటి వనరులు, అటవీ శాఖ పరిధిలోని 474 చెరువులతో పాటు, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న సుమారు 6 లక్షల 77 వేల పైచిలుకు ఇంకుడు గుంతల నిర్వహణ కోసం అన్ని శాఖలు ఒకే తాటిపైకి వచ్చి సమన్వయంతో పనిచేస్తున్నాయని ఆయన సవివరంగా చెప్పారు. క్షేత్రస్థాయిలో పనులు ఎంత వేగంగా జరుగుతున్నాయో వివరిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 81,997 పనులను గుర్తించగా, అందులో ఇప్పటికే 48,529 పనులకు ప్రభుత్వ అనుమతులు మంజూరు చేశామన్నారు. ముఖ్యంగా 50 శాతం కంటే తక్కువ నీరున్న చెరువులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ సుమారు 30,304 చెరువుల యాక్షన్ ప్లాన్లు, అలాగే 7,225 గ్రామాల యాక్షన్ ప్లాన్లు పూర్తి చేశామని తెలిపారు. కాలువల మరమ్మతులు, పూడికతీత లాంటి నిర్వహణ (ాడవీ) పనుల కింద 6,502 పనులకు గానూ ఏకంగా 397.53 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన పంచుకున్నారు. ఈ పనుల పురోగతిలో విజయనగరం, పార్వతీపురం మన్యం, మరియు నంద్యాల జిల్లాలు అత్యుత్తమంగా ముందు వరుసలో ఉన్నాయని ఆయన ఆయా జిల్లాల కలెక్టర్లను అభినందించారు.

రాబోయే రోజుల్లో ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టి, భవిష్యత్తు తరాలకు నీటి కరువు లేని సుసంపన్నమైన రాష్ట్రాన్ని అందించేలా కలెక్టర్లంతా పూర్తి బాధ్యతతో పనిచేయాలని సాయి ప్రసాద్ గారు దిశానిర్దేశం చేశారు.

## దివ్యాంగుల జీవితాల్లో 'స్వాభిమాన' వెలుగులు

(మొదటి పేజీ తరువాయి)

దీనికోసం యూత్ ఫర్ జాబ్స్అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏకంగా 6 ప్రత్యేక జాబ్ మేళాలు నిర్వహించారు. ఈ మేళాలకు 213 మంది దివ్యాంగులు హాజరుకాగా, వారికి ఒక నెల పాటు ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇచ్చి, 153 మందికి ట్రెండ్స్, మ్యాక్స్, వెస్ట్ సైడ్, లైఫ్ స్టైల్ లాంటి ప్రముఖ కంపెనీలతో పాటు పలు బీపీఓ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పించారు. అలాగే స్వయం ఉపాధి కింద సాధించిన విజయాలను చెబుతూ, కొత్తూరు మండలం మాతల గ్రామానికి చెందిన పట్టా రాంబాబు అనే దివ్యాంగుడి స్ఫూర్తిదాయక కథను కలెక్టర్ సభలో పంచుకున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఙ్రాూాణజ) సహకారంతో అతనికి 40 వేల రూపాయల రుణం ఇప్పించి, సొంతంగా ఒక టిఫిన్ సెంటర్ పెట్టుకునేలా అండగా నిలిచామని వివరించారు.

# బెంచ్ మార్క్ సెట్ చేసేలా ఏపీ అభివృద్ధి చెందాలి




**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : అభివృద్ధి సహా వివిధ రంగాల్లో బెంచ్ మార్క్ సెట్ చేసేలా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడుకునేవారో... ఇప్పుడేం మాట్లాడుకుంటున్నారో ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధికి గ్రామస్థాయి ఉద్యోగులను కూడా మోటివేట్ చేసే బాధ్యతను జిల్లా కలెక్టర్లే తీసుకోవాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో రెండు రోజులపాటు జరిగే 7వ కలెక్టర్ల కాన్ఫరెన్సు గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పాలకుల నుంచి రూ. 9.74 లక్షల కోట్ల అప్పులు ప్రభుత్వానికి సంక్రమించాయి. 94 కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి రూ.10 వేల కోట్లను గత ప్రభుత్వం డైవర్ట్ చేసింది. రూ.1.30 లక్షల కోట్ల బిల్లులు కూడా గత పాలకులు మనపై రుద్దారు. గత పాలకుల నిర్వాకం వల్ల రాష్ట్రం గుంతలు పడిన రోడ్లతో విధ్వంసమైంది. అందరి సహకారంతో అలాంటి పరిస్థితి నుంచి గట్టెక్కి... వ్యవస్థలను గాడిలో పెట్టగలిగాం. ప్రజా ప్రతినిధులు–అధికారుల కలయికే ప్రభుత్వం. ప్రజాస్వామ్యంలో సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత. ఇప్పుడు సంక్షేమాన్ని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం. జీవన ప్రమాణాలు పెంచేలా పాలన సాగిస్తున్నాం. వివిధ పాలసీలతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. ప్రజల సంతృప్తి స్థాయిని కొలమానంగా పెట్టుకుని పాలన అందిస్తున్నాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

"అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పనిచేసిన చోట ప్రజల నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ వస్తోంది. మంత్రుల నుంచి క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజాప్రతినిధి, ఉద్యోగి వరకూ అంతా బాధ్యతగా ఉండాలి. వచ్చిన ఫిర్యాదులు వందశాతం పరిష్కారం కావాల్సిందే. ఆర్థికేతర ఫిర్యాదులను పరిష్కరించకుండా.. కొందరు పైకి కిందకు ఫైళ్లు తిప్పుతున్నారు... వాటిని తక్షణం పరిష్కరించాలి. ఆర్థికపరమైన ఫిర్యాదుల గురించి కూడా విచారణ చేసి సరైన వాటిని పరిష్కరించాలి. 2027 మార్చి నాటికల్లా రెవెన్యూ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన కావాలి. సమస్య పరిష్కారం కోసం వినూత్నంగా ఆలోచనలు చేస్తే సుపరిపాలన అందించినట్టే. డబ్బులు లేవనడం కాదు... సంపద సృష్టికి పని చేయాలి... చేద్దాం. వెల్ఫేర్, డెవలప్మెంట్, వెల్త్ క్రియేషన్ అనేది ఓ సైకిల్. అభివృద్ధి లేకుండా సంపద లేదు. సంపద లేకుండా సంక్షేమం లేదు. సూపర్ సిక్స్ పథకాలతో భద్రత, భరోసా కల్పించాం. పీ4తో ఆర్థిక ప్రమాణాలు పెంచుతున్నాం. 26 కొత్త పాలసీలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ అంటే నమ్మకాన్ని కల్పించాం. రాయల్ ఎన్ ఫీల్డ్ వాహనాన్ని డ్రైవ్ చేయడమనేది గర్వంగా ఉండేది. కాలేజీ రోజుల్లో ఎన్ ఫీల్డ్ డ్రైవ్ చేయడాన్ని గొప్పగా ఫీలయ్యేవాళ్లం. అలాంటి రాయల్ ఎన్ ఫీల్డ్ సంస్థను ఏపీకి తెచ్చాం. రూ. 23 లక్షల కోట్ల ఎంఓయూలు చేసుకున్నాం. ఇవి సాకారమైతే 24 లక్షల మేర ఉద్యోగాలు వస్తాయి. గ్రీన్ ఎనర్జీతో పాటు గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఉత్పత్తి దిశగా ముందుకు వెళుతున్నాం. డేటా, ఏఐ, క్వాంటం లాంటి టెక్నాలజీలకు ఏపీ కేంద్రంగా మారనుంది. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ లాంటి దిగ్గజ కంపెనీలు ఏపీకి వచ్చాయి. రోజుకో ఒప్పందం, వారానికో శంకుస్థాపన చేసుకోగలుగుతున్నాం. వేసవిలో దేశ ప్రజలను చల్లబరిచే ఏసీలు మన రాష్ట్రం నుంచే సరఫరా చేసే పరిస్థితికి వచ్చాం."అని సీఎం వివరించారు.

**బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు చేసే కలెక్టర్లే నోడల్ ఆఫీసర్లు** : "గత ప్రభుత్వం అనవసరంగా ప్రైవేటు భూములను నిషేధిత జాబితాలో పెట్టేసింది. కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు విసిగిపోతున్న పరిస్థితి ఉంది. భూముల విషయంలో జీరో ఎర్రర్ రికార్డులు తయారు చేయాలి. రోడ్లు, వంతెనలు, ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి. ప్రతీ మూడు నెలలకూ నిర్వహించే కలెక్టర్ల సదస్సు మంత్రులు, అధికారులకు క్వార్టర్లీ పరీక్షలు. ప్రజల కోసం పనిచేసే వ్యక్తులు ఎవరికీ భయపడాల్సిన అవసరమే లేదు. పబ్లిక్ రిలేషన్స్ ఎంతో ముఖ్యమో... పబ్లిక్ డెలివరీ కూడా అంతే ముఖ్యం. లాస్ట్ మైల్ లో ఉండే ఉద్యోగిని కూడా మోటివేట్ చేస్తే అద్భుతంగా పని చేయగలరు. విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చి 0.30 పైసల మేర కొనుగోలు వ్యయం తగ్గించాం. మరో 0.30 పైసలు త్వరలోనే తగ్గిస్తాం... తొలిసారి ట్రూ డౌన్ చేయగలిగాం. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాం... ఆన్ లైన్ లో పన్నులు కట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పదో తరగతి టాపర్ల ఫోటోలతో యాడ్ ఇచ్చాం. ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని చాటి చెప్పాం. డిమాండ్ డ్రివెన్ అగ్రికల్చర్, ఆక్వా కల్చర్ దిశగా అడుగులు వేస్తున్నాం. అన్ని రంగాల్లో... అన్ని వ్యవస్థల్లో ఏపీ పనితీరు బెంచ్ మార్క్ గా మారాలి. జిల్లాలు, కలెక్టర్ల మధ్య అభివృద్ధిలో పోటీ ఉండాలి. జిల్లాల్లో అమలు చేసే ఉత్తమ పద్ధతులను బెస్ట్ ప్రాక్టీసెస్ మిగతా జిల్లాల్లోనూ అమలు చేస్తాం... ఆ కలెక్టర్లనే వాటికి నోడల్ ఆఫీసరుగా పెడతాం. సీయింగ్ ఇజ్ బిలీఫ్ అనే విధానంలో 3 రోజుల కార్యదర్శులు, 6 రోజులు హెచ్వోడీలు, 8 రోజులు కలెక్టర్లు ఫీల్డ్ కు వెళ్లాలి. సామాజిక మాధ్యమాలను సక్రమంగా వినియోగించుకోవాలి. రిజల్ట్ ఓరియేంటేషనుతో ప్రతి ఒక్కరూ పని చేయాలి. ఆఫీస్ టెల్స్ యూ డేటా... ఫీల్డ్ టెల్స్ యూ ట్రూత్.. దీన్ని గుర్తు పెట్టుకోవాలి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఈజ్ నాట్ స్లోగన్... గవర్నెన్స్ డిసైడ్స్ ద స్పీడ్ ఆఫ్ గ్రోత్. ఫైల్స్ షుడ్ నాట్ మూవ్... రిజల్ట్స్ షుడ్ మూవ్.. అప్పుడే ప్రజలకు మంచి సేవలు అందుతాయి."అని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. 7వ కలెక్టర్ల కాన్ఫరెన్సులో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

# పారిశ్రామిక హబ్‌గా ఏపీ



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : రాష్ట్రంలో ఏర్పడే భారీ పరిశ్రమలకు అనుబంధ రంగాల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలకు అవకాశం ఉందని... వీటికి ఎంఎస్ఎంఈ రంగంలో ప్రోత్సాహం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలు వస్తున్న సందర్భంలో ఏర్పడే ఎకో సిస్టంలో ఎంఎస్ఎంఈలు కీలక పాత్ర పోషించేలా చూడాలని ఆదేశించారు. రెండు రోజుల పాటు రాష్ట్ర సచివాలయంలో జరిగే 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో భాగంగా తొలి రోజైన గురువారం నాడు వివిధ శాఖల పనితీరు మీద.. క్షేత్ర స్థాయిలో అమలు విధానంపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. దీంట్లో భాగంగా విద్య, వైద్యం, పెట్టుబడుల గ్రౌండింగ్ వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన సంస్థలకు భూ కేటాయింపులు వంటి విషయాల్లో ఏమైనా ఇబ్బందులుంటే వాటిని వెంటనే పరిష్కరించాలి. 22ఏ పరిధిలో ఉన్న ఏపీఐఐసీ భూములను నిషేధిత జాబితా నుంచి తప్పించాలి. రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీల ద్వారా నిషేధిత భూములను క్లియర్ చేయాలి. జిల్లాల్లోని వివిధ ఉత్పత్తులు పాన్ ఇండియా, గ్లోబల్ బ్రాండ్స్ కావాలి. అరకు కాఫీ లాంటి బ్రాండింగ్ ఏపీ ఉత్పత్తులకు రావాలి. మనం రోజూ వారీగా వినియోగించే చాలా ఉత్పత్తుల కొనుగోలు ద్వారా విదేశాలకు డబ్బులు చెల్లిస్తున్నాం. ఏపీ ఉత్పత్తులకు క్వాలిటీ, బ్రాండింగ్ వంటివి వస్తే ఆ ఆదాయం మనకే వస్తుంది. పారిశ్రామిక పార్కులు, ఉత్పత్తి యూనిట్ల వద్ద ఎంఎస్ఎంఈ ఎకోసిస్టమ్ అభివృద్ధి కావాలి. భారీ పరిశ్రమలకు అనుబంధ పరిశ్రమలుగా ఎంఎస్ఎంఈలు అభివృద్ధి కావాలి. గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్ ఏపీకి రావడంతో క్యారియర్ ఏసీ సంస్థ రాష్ట్రానికి వచ్చింది. డేటా సెంటర్లకు, క్వాంటం కంప్యూటింగ్ వంటి వ్యవస్థలకు బల్క్ చిల్లర్స్ ను ఏపీకి వచ్చిన ఏసీ సంస్థలే సరఫరా చేస్తాయి. అమరావతిలో క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీ ఏర్పాటు అయ్యింది. క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ పని చేయటం ప్రారంభిస్తే వాటికి కావాల్సిన పరికరాల ఉత్పత్తి కూడా చేసేలా ఎకోసిస్టమ్ వస్తుంది. ఈ విధంగా అభివృద్ధి చెందే ఎకో సిస్టంలో ఎంఎస్ఎంఈలు కీలకంగా ఉండాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించేలా ప్రణాళికలు** : "రాష్ట్రంలో 15 లేబర్ అడ్డాలు నిర్మిస్తున్నాం. కార్మికులు పని కోసం రోడ్ల మీద వేచి ఉండకుండా... లేబర్ అడ్డాల్లో కూర్చొంటారు. పని లేని సమయంలో కార్మికులకు స్కిల్ డెవలప్మెంటులో శిక్షణ ఇస్తాం. ఇక ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా వారిలో ఆరోగ్య అవగాహన కల్పించాలి. ప్రీవెంటివ్ హెల్త్ సక్సెస్ అయితే ప్రజలకు వైద్య ఖర్చులు కూడా తగ్గుతాయి. జిల్లాల వారీగా హెల్త్ స్కోర్ లు తయారు చేయాలి. సోలార్ రూఫ్ టాప్, కుసుమ్ స్కీంలను ఇంటిగ్రేట్ చేసి ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలపై సౌర విద్యుత్ ఉత్పత్తి చేయాలి. అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలు, పాఠశాలలు, కళాశాలలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలి. రానున్న కాలంలో విద్యుత్ నిమిత్తం ఒక్క పైసా కూడా ఖర్చు చేయాల్సిన అవసరం రానంతగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద సోలార్ పవర్ ఉత్పత్తి జరగాలి. 22 లక్షల పంపు సెట్లకు పీఎం కుసుమ్ ద్వారా సోలార్ పవర్ పెట్టుకుంటే మంచి ప్రయోజనం ఉంటుంది. బెస్ట్ ప్రాక్టీసెస్ కు మెంటార్లుగా జిల్లాల కలెక్టర్లను నియమిస్తాం. స్కూళ్లల్లో స్మార్ట్ కిచెన్ మెంటార్ గా కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఉంటారు. రాష్ట్రానికి రూ.1 లక్ష కోట్లకు పైగా విలువైన 64 జాతీయ రహదారి ప్రాజెక్టులు వస్తున్నాయి. రూ.64 వేల కోట్ల విలువైన 624 రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. వీటితో పాటు.. రూ. 2 లక్షల కోట్ల ప్రాజెక్టులు డీపీఆర్ దశలో ఉన్నాయి. 4 లేన్లతో రైల్వే మార్గాల విస్తరణ జరగబోతోంది. ఆర్వోబీలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి కావాలి. లాజిస్టిక్స్ పార్కులు వస్తే పెద్ద ఎత్తున ఎకనామిక్ యాక్టివిటీ వస్తుంది. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువ పడే అవకాశం ఉంది... దీనికి తగ్గట్టు కలెక్టర్లు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాధార పంటలు, మెట్ట పంటలు, ఉద్యాన పంటలకు అనుగుణంగా నీటి ప్రణాళికలు చేసుకోవాలి. పశువులకు దాణాకు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. గ్రీన్ కవర్ పెరగాలి.. అటవీ శాఖ దీనిపై చర్యలు తీసుకోవాలి. స్వచ్ఛ రథాల ద్వారా వ్యర్థాల సేకరణ... స్వచ్ఛ పథాల రహదారుల శుభ్రతపై దృష్టి పెట్టాలి. స్థానిక సంస్థల ఎన్నికలను త్వరలో నిర్వహిస్తాం." అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# పాలనలో సరికొత్త అధ్యాయం

(మొదటి పేజీ తరువాయి)

స్వాభిమాన్ పేరిట దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ప్రజెంట్ చేశారు. వ్యవసాయం, అక్వాకల్చర్ వ్యర్థాలను హై వ్యాల్యూ బయో ప్రాడెక్టుగా మలిచే సర్క్యులర్ ఎకానమీ బ్లూ ప్రింట్ పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ వివరించారు. అలాగే కోకో ద్వారా చాక్లెట్ తయారీలో మహిళల భాగస్వామ్యంపై మరో ప్రజెంటేషన్ ఇచ్చారు. స్వర్ణగ్రామ ఆరోగ్య దర్శిని పేరుతో గ్రామస్థాయిలో ఆరోగ్య పరిరక్షణా కార్యక్రమంపై పలనాడు జిల్లా కలెక్టర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ల్యాండ్ పూలింగ్ స్కీమ్ ద్వారా శెట్టిపల్లి మోడల్ టౌన్ షిప్ రూపకల్పనపై తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రజెంట్ చేశారు. గతంలో కూడా వివిధ జిల్లాల కలెక్టర్లు బెస్ట్ ప్రాక్టీసెస్ ను ప్రజెంట్ చేశారు. దీంతో మొత్తంగా తొమ్మిది బెస్ట్ ప్రాక్టీసెస్ ను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సీఎం నిర్ణయించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పద్ధతులను అమలు జరిగేలా మానిటర్ చేసే బాధ్యతలను వారికే అప్పగించారు. ఈ మేరకు సదురు జిల్లా కలెక్టర్లనే మెంటార్లుగా సీఎం ప్రకటించారు. అలాగే జలధార సహా వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఉత్తమ పద్దతుల విధానాన్ని ప్రవేశపెట్టడంతో మూసపద్ధతి ఆలోచనల నుంచి కలెక్టర్లు బయటకు వస్తున్నారు. ఇలాంటివి అమలు చేస్తే ప్రజలకు చక్కటి సేవలు అందుతాయి. వినూత్న ఆలోచనల ద్వారా తక్కువ ఖర్చుతో మెరుగైన ఫలితాలు వస్తాయి. కలెక్టర్లు అమలు చేసిన బెస్ట్ ప్రాక్టీసెస్ ద్వారా ప్రజల్లో అవగాహన కూడా కలుగుతోంది. ప్రజలకు మేలు జరిగేలా.. లబ్ధి చేకూరేలా ఉత్తమ పద్ధతులను అమలు చేస్తే ప్రజల నుంచి ఆదరణ కూడా లభిస్తుంది. బెస్ట్ ప్రాక్టీసెస్ ద్వారా జిల్లాల్లో అత్యుత్తమ విధానాలు రాష్ట్రంలో అమలు అయ్యేందుకు అవకాశం ఏర్పడింది. ల్యాండ్ పూలింగ్ లాంటి వినూత్న ప్రక్రియ ద్వారా తిరుపతి జిల్లా శెట్టిపల్లిలో ప్రజలకు, ప్రభుత్వానికి ఆస్తి చేకూరింది. రాష్ట్రంలో లిటిగేషన్లు అన్ లాక్ కావాలి. అప్పుడే వివాదాలు పరిష్కారమై సంతోషంగా ఉంటారు. సింగపూర్ లో అనుసరించిన అత్యుత్తమ విధానాలను అమలు చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశాం."అని ముఖ్యమంత్రి చెప్పారు.




**ఉత్తమ పద్దతుల పర్యవేక్షణకు సీఎం చంద్రబాబు ప్రకటించిన మెంటార్ల వివరాలు** : స్మార్ట్ కిచెన్స్ – కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, సంజీవని ప్రాజెక్టు – చిత్తూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు సుమిత్, కృతికా శుక్లా, జలధార ప్రాజెక్టు – అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా ఫోర్ విజిట్స్ ఏ విలేజ్ కాన్సెప్ట్ – నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ముస్తాబు – పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, నెట్ జీరో కాన్సెప్ట్ – అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్, దివ్యాంగులకు ఆసరాగా ఉండే స్వాభిమాన్ – శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఆక్వా, వ్యవసాయ వ్యర్థాల సమర్థ వినియోగం–సర్కులర్ ఎకానమీ – పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి, అన్ లాకింగ్ వెల్త్ కాన్సెప్ట్ – తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్.

**జలధారతో విద్యుత్ ఆదా** : "జలధార–జలహారతి కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలి. నీటి వనరులను కాపాడుకోవాలి. భూగర్భ జలాలు పెంచాలి... వర్షపు నీటిని ఒడిసి పట్టేలా కాల్వలను, చెరువులను బాగు చేసుకోవాలి. జలధారతో భూగర్భ జలాలు పెరిగితే.. బోర్ల వినియోగం తగ్గుతుంది.. విద్యుత్ ఆదా అవుతుంది. ఇది తక్షణం జరగకున్నా.. భవిష్యత్తులో ఈ కార్యక్రమంతో ఎంతో మేలు జరుగుతుంది. ఇక ప్రతీ జిల్లాలోనూ ఆర్టీఐహెచ్ స్పోక్ మోడళ్లను అభివృద్ధి చేయాలి. ప్రభుత్వానికి కావాల్సిన ఏఐ సొల్యూషన్లను ఆర్టీఐహెచ్ ద్వారా పొందే అవకాశం ఉంటుంది. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు స్టూడెంట్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ త్వరలో నిర్వహిద్దాం. జిల్లా కలెక్టర్లు డీపీఐసీ సమావేశాన్ని నిర్వహించాల్సిందే. వన్ ఫ్యామిలీ – వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమానికి ఊతమిచ్చేలా పరిశ్రమలు పెద్ద ఎత్తున వచ్చేలా చూడాలి.

# ప్రజల నమ్మకమే ప్రభుత్వ బలం



(మొదటి పేజీ తరువాయి)

సభతో పంచుకున్నారు. ఆ పర్యటనను కొందరు ఎంజాయిమెంట్ ట్రిప్ అని పిలిచారని, కానీ అది వాస్తవానికి దూరమైన మాటని ఆమె స్పష్టం చేశారు. విమానం 4 గంటలకు ఉంటే తాము 2 గంటలకే క్లాస్‌రూమ్‌లో కూర్చున్నామని, ఒక్క రోజు కూడా విశ్రాంతిగా గడపలేదని ఆమె చెప్పారు. ప్రతి క్షణం నేర్చుకోవడానికే వినియోగించామని ఆమె స్పష్టం చేశారు.

సింగపూర్ అంతటా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత కనిపించిందని మంత్రి అన్నారు. ఎక్కడికి వెళ్ళినా సీఎం గారి నీడ కనపడుతూనే ఉందని, సింగపూర్ అనుసరిస్తున్న విధానాలను ఆయన ఎప్పటి నుంచో మాట్లాడుతున్నారని ఆమె పేర్కొన్నారు. 1996లోనే ముఖ్యమంత్రి జన్మభూమి కమిటీల ద్వారా పబ్లిక్ పార్టిసిపేషన్ గురించి మాట్లాడారని, ప్రజలు ప్రభుత్వంతో కలిసి పని చేయాలనే ఆలోచన అప్పటి నుంచే ఆయనకు ఉందని ఆమె గుర్తు చేశారు.

అయితే సింగపూర్ పబ్లిక్ పార్టిసిపేషన్‌కు మించి పబ్లిక్ ట్రస్ట్ మీద దృష్టి పెట్టిందని మంత్రి వివరించారు. అక్కడ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ చాలా బలంగా ఉందని, ఏదైనా పథకం తీసుకొచ్చే ముందే ప్రజలకు చెప్పి సిద్ధం చేస్తారని ఆమె తెలిపారు. జరగబోయే మార్పులను ముందే అర్థమయ్యేలా చేయడం వల్ల ప్రజలు వ్యతిరేకించకుండా సహకరిస్తారని ఆమె అన్నారు. ప్రభుత్వం ఏదైనా చేయాలంటే ముందు ప్రజల నమ్మకం సంపాదించాలని, అది రాత్రికి రాత్రి సాధ్యం కాదని ఆమె స్పష్టం చేశారు.

సహజ వనరులు లేకుండా కూడా అన్నీ సొంతంగా సృష్టించుకుని సింగపూర్ ఎదిగిన తీరు అత్యంత స్ఫూర్తిదాయకంగా ఉందని మంత్రి అన్నారు. నీళ్ళు కూడా శుద్ధి చేసుకుని తాగే దేశం ఇంత ఎత్తుకు ఎదిగిందంటే... వనరులు ఉన్న మన రాష్ట్రం ఎందుకు వెనకబడాలని ఆమె ప్రశ్నించారు.


యువత క్రమశిక్షణ విషయంలో సింగపూర్ అనుసరిస్తున్న పద్ధతి గురించి మాట్లాడుతూ, అక్కడ ం2 తర్వాత యువతకు డిఫెన్స్ కోచింగ్ ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఇది కేవలం దేశ రక్షణకు కాదని, క్రమశిక్షణ, బాధ్యత, దేశంపై ప్రేమ అలవడేలా చేయడానికని ఆమె చెప్పారు. ఈ దశ దాటిన యువత జీవితంలో ఏ పని చేసినా బాధ్యతగా చేస్తారని అన్నారు. మన రాష్ట్రంలో ఇలాంటి మెకానిజమ్ ఎలా తీసుకురావాలో కలెక్టర్లు ఆలోచించాలని ఆమె పిలుపు ఇచ్చారు.

హోం మంత్రిగా తనను అత్యంత ఆకర్షించింది అక్కడి శాంతిభద్రతల వ్యవస్థ అని ఆమె చెప్పారు. సింగపూర్‌లో క్రైమ్ రేట్ చాలా తక్కువని, దానికి కారణం పోలీసుల సంఖ్య కాదని వివరించారు. అక్కడి అధికారులు చెప్పిన మాట తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, "20 వేల మంది పోలీసులు ఉన్నా 20 లక్షల మంది పోలీసింగ్ చేస్తారని" వారు అన్నారని మంత్రి తెలిపారు. అంటే ప్రజలనే పోలీసులుగా తీర్చిదిద్దారని, శాంతిభద్రతలు తమ బాధ్యత అని ప్రజలకు అనిపించేలా చేయగలిగారని ఆమె అన్నారు.

ఆ వ్యవస్థను మరింత వివరిస్తూ.. అక్కడ ఏదైనా తప్పు జరిగితే 100కు డయల్ చేయాల్సిన అవసరం లేదని, +శీశీస్త్రశ్రీవ లింక్ ద్వారా కంప్లయింట్ పెట్టవచ్చని మంత్రి తెలిపారు. అందులో ప్రత్యేకత ఏమిటంటే బాధితులు మాత్రమే కాదు, సంఘటన చూసిన ఏ పౌరుడైనా కంప్లయింట్ నమోదు చేయవచ్చని, వారి సమాచారం గోప్యంగా ఉంచడం వల్ల ప్రజలు భయపడకుండా ముందుకు వస్తున్నారని ఆమె వివరించారు.

న్యాయ వ్యవస్థలో సింగపూర్ అనుసరిస్తున్న అప్పీళ్ళ విధానం కూడా చాలా ఆదర్శంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. మన దగ్గర అప్పీల్ చేయడం చాలా సులభంగా ఉండటం వల్ల అదే కేసులు పదేళ్ళు, పదిహేనేళ్ళు నడుస్తున్నాయని ఆమె అన్నారు. సింగపూర్‌లో అప్పీల్ చేయాలంటే తప్పనిసరిగా కొత్త ఆధారాలు సమర్పించాలని, పాత విషయమే మళ్ళీ తీసుకొచ్చి కాలయాపన చేయడానికి ఆ వ్యవస్థ అనుమతించదని ఆమె వివరించారు. దీని వల్ల కేసులు వేగంగా తేలుతున్నాయని, బాధితులకు సత్వరం న్యాయం దొరుకుతోందని అన్నారు. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి రిప్రజెంటేషన్ ఇవ్వాలని, అది దేశ న్యాయ వ్యవస్థలో పెద్ద సంస్కరణకు నాంది పలుకుతుందని ఆమె సూచించారు.

ఈ అమూల్యమైన అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తోంది. ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తోంది. కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతో పెట్టుబడులు పెరుగుతుండగా, వాటి క్రెడిట్‌ను జగన్ తీసుకునే అనైతిక ప్రయత్నం చేస్తున్నారు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ




శుక్రవారం 08.05.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 16 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00

# నేను కాదు.. మనం

- క్షేత్ర స్థాయి ఉద్యోగుల అనుభవాన్ని వినియోగించుకోవాలి
- సింగపూర్ ఉత్తమ విధానాలను ఓ జిల్లాలో అమలు చేద్దాం
- టూరిజం అభివృద్ధి చేసిన జిల్లాకు అత్యధిక ఆదాయం
- 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** టీమ్ వర్క్‌తోనే అభివృద్ధి జరుగుతుందని... నేను అని కాకుండా.. మనం అనే ఆలోచన విధానం అందరిలో రావాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇక నుంచి తాను కూడా నేను అనే పదాన్ని పక్కన పెట్టి మనం అనే పదాన్ని ఉపయోగిస్తానని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన 7వ కలెక్టర్ల కాన్ఫరెన్సులో వివిధ అంశాలపై చర్చ జరిగింది. దీంట్లో భాగంగా జీఎస్డీపీ గ్రోత్, జిల్లాల వారీగా జీఎస్డీపీ అంచనాలు, సింగపూర్ దేశంలో మంత్రులకు ట్రైనింగ్ వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."నేర్చుకోవటం అనేది నిరంతర ప్రక్రియ, అత్యుత్తమ విధానాలు ఎక్కడున్నా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. సింగపూర్ దేశంలో అనుసరిస్తున్న పాలనా విధానాలు అక్కడి ప్రజల విశ్వాసాన్ని దక్కించుకున్నాయి. సింగపూర్ అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను తీసుకుని ఓ జిల్లాను మోడల్ గా అభివృద్ధి చేద్దాం. సింగపూర్ విధానాల అమలుకు 90 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసి పర్యవేక్షణ చేపట్టాలి. సింగపూర్ దేశంలో నేను కాదు.. మనం అనే విధానాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో కూడా నేను కాదు మనం అనే విధానాన్నే అవలంభిద్దాం. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చినా... సంక్షేమ, అభివృద్ధి జరగుతున్నా.. అందరి కృషి వల్లే సాధ్యమైంది. కలిసి కట్టుగా పని చేస్తే... ప్రతి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఓన్ చేసుకుంటే ప్రభుత్వం మరింత విజయవంతంగా సేవలు అందించగలదు. నేను కాదు మనం అనే విధానాన్ని నాతో ప్రారంభిస్తున్నా. ప్రతి ఒక్కరూ ఇదే తరహాలో ఆలోచన చేయాలి. జీఎస్డీపీ విషయంలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో ప్రజలపై ప్రభావం చూపిస్తాయి. గిరిజన ప్రాంతంలో ఉంటూనే పార్వతీపురం, అల్లూరి జిల్లాల్లో అభివృద్ధి వేర్వేరుగా ఉంది. అల్లూరి జిల్లాలో కాఫీ పంటకు విలువ జోడింపుతో జీఎస్డీపీ ఎక్కువగా ఉంది. అభివృద్ధిపై దృష్టి సారించాలి... ప్రగతి సాధనలో కీలకంగా వ్యవహరించాలి. సర్వీస్ సెక్టార్ మరింతగా పెరగాలి. దేశ జీడీపీలో ఏపీ 10 శాతం మేర వ్యవసాయ ఉత్పత్తుల వాటాను కలిగి ఉంది. కొన్ని జిల్లాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ ఉన్నాయి.. వాటికి సంబంధించిన ప్లాంట్లు వస్తే మరింత అభివృద్ధికి ఆస్కారం ఉంది. జీఎస్డీపీ గ్రోత్ విషయంలో కలెక్టర్లు ఎలా పని చేస్తున్నారనే అంశంపై అధ్యయనం చేస్న్?న్నాం. నూతన ఆవిష్కరణలతో అభివృద్ధి ఎలా సాధించాలన్నదానిపై జిల్లా కలెక్టర్లు ఆలోచనలు చేయండి.

మిగతా 2లో...

## బెంచ్ మార్క్ సెట్ చేసేలా ఏపీ అభివృద్ధి చెందాలి

- రాష్ట్రంలో రోజుకో ఎంఓయూ... వారానికో శంకుస్థాపన
- వేగంగా పనిచేయాలి... అంతే వేగంగా అభివృద్ధి చూపించాలి
- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ స్లోగన్‌కే పరిమితం కాకూడదు
- పబ్లిక్ రిలేషన్స్ ఎంత ముఖ్యమో... పబ్లిక్ డెలివరీ అంతే ముఖ్యం
- వినూత్నంగా ఆలోచిస్తే నిధుల కొరతను అధిగమించవచ్చు
- జిల్లా కలెక్టర్ల మధ్య అభివృద్ధిలో పోటీ ఉండాలి

2 లో

## పారిశ్రామిక హబ్‌గా ఏపీ

- భారీ కంపెనీలకు అనుబంధ పరిశ్రమలుగా ఎంఎస్ఎంఈలు
- పారిశ్రామికాభివృద్ధి ఎకో సిస్టంలో ఎంఎస్ఈలు కీలకం
- వైద్య ఖర్చులు తగ్గాలి... విద్యుత్ భారం తగ్గాలి
- అసంఘటిత కార్మికులకూ నైపుణ్య శిక్షణ
- బెస్ట్ పాలసీలకు మెంటార్లుగా జిల్లా కలెక్టర్లు
- 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు

2 లో

## పశ్చిమబెంగాల్ అసెంబ్లీ రద్దు



**కోల్‌కతా(జర్నలిస్ట్ ఫైల్) :** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి గురువారం రద్దు చేశారు. ముఖ్యమంత్రి పదవికి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో.. గవర్నర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. బెంగాల్‌లో శనివారం కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. శుక్రవారం బీజేపీ శాసనసభాపక్షం సమావేశం కానుంది. ఈ సమావేశంలో శాసనసభాపక్ష నేతను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. అసెంబ్లీ రద్దుతో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని గవర్నర్ రవి బర్తరఫ్ చేసినట్లు అయింది. 294 స్థానాలు ఉన్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి రెండు విడతలుగా ఎన్నికలు జరిగాయి. మే 4వ తేదీన ఈ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అధికారాన్ని బీజేపీకి ఓటర్ కట్టబెట్టాడు. దీంతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్పష్టమైన మెజార్టీ ఓటర్ ఇచ్చారు.

దీంతో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీజేపీ అగ్రనేతలు ముహూర్తం ఖరారు చేశారు. మే 9వ తేదీ ఉదయం10 గంటలకు ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని

మిగతా 3లో...



## పాలనలో సరికొత్త అధ్యాయం

- పరిపాలనలో కొత్త విధానానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు
- కలెక్టర్లు అమలు చేసిన ఉత్తమ విధానాలను రాష్ట్ర వ్యాప్త అమలుకు నిర్ణయం
- 9 బెస్ట్ విధానాలను అమలు చేసే బాధ్యతను 10 మంది కలెక్టర్లకు అప్పగింత
- 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో బెస్ట్ విధానాలకు మెంటార్లను ప్రకటించిన ముఖ్యమంత్రి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** కలెక్టర్ల కాన్ఫరెన్సులో ఉత్తమ విధానాలను ప్రజెంట్ చేయించడం ద్వారా కలెక్టర్లు వినూత్నంగా ఆలోచిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ విధానం ద్వారా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తుండడంతో కలెక్టర్లు వినూత్నంగా ఆలోచిస్తున్నారన్నారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగిన 7వ జిల్లా కలెక్టర్ల తొలి రోజు సమావేశంలో నాలుగు జిల్లాల కలెక్టర్లు వారు అవలంభించిన ఉత్తమ పద్ధతులను ప్రజెంట్ చేశారు.

మిగతా 2లో...

## సింగపూర్ మోడల్‌పై ఏపీ దృష్టి



- 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం
- జిల్లాల సమగ్ర పాలన, రియల్‌టైమ్ మానిటరింగ్, ప్రజాభిప్రాయ సేకరణకు ప్రాధాన్యం
- జిల్లా కలెక్టర్ల మొదటి రోజు సమావేశంలో సింగపూర్ పర్యటన వివరాల్ని వివరించిన వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** సింగపూర్ పర్యటన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సంస్కరణలకు వేగం పెంచేందుకు 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశామని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సింగపూర్ పర్యటనపై సమగ్ర నివేదికను ఆయన సమర్పించారు.

మిగతా 3లో...

## ప్రజల నమ్మకమే ప్రభుత్వ బలం

- హోం మంత్రి వంగలపూడి అనిత
- 7వ కలెక్టర్ల సదస్సులో సింగపూర్ పర్యటన అనుభవాలు పంచుకున్న హోం మంత్రి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన 7వ కలెక్టర్ల సదస్సులో గురువారం హోం మంత్రి వంగలపూడి అనిత SAGE కార్యక్రమం కింద చేసిన సింగపూర్ పర్యటన అనుభవాలను

- 2లో...

## ప్రతి నీటి బొట్టుకూ భద్రత..


- 'జలధార'తో రాష్ట్రానికి జలకళ!



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు జలవనరుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరి జి. సాయి ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలధార' ప్రాజెక్టుపై సమగ్రమైన ప్రజెంటేషన్ ఇచ్చారు.

మిగతా 2లో...

## తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్..!



**చెన్నై (జర్నలిస్ట్ ఫైల్) :** తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గవర్నర్‌తో టీవీకే అధినేత విజయ్ 40 నిమిషాల భేటీ అనంతరం ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. టీవీకే పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించేందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. రాష్ట్రంలో 108 అసెంబ్లీ సీట్లతో టీవీకే అతి పెద్ద పార్టీగా ఉంది. కాంగ్రెస్, వీసీకేల మద్దతుతో ఆ పార్టీ బలం 114కు చేరింది.

ఈ సమావేశం సందర్భంగా విజయ్‌కు గవర్నర్ పలు ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు అవసరం కాగా.. మీ దగ్గర అంత మంది ఎమ్మెల్యేలు లేరు కదా? అని ప్రశ్నించినట్లు సమాచారం. మ్యాజిక్ ఫిగర్ లేకుండా ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తారు?,

మిగతా 3లో...

## దివ్యాంగుల జీవితాల్లో 'స్వాభిమాన' వెలుగులు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో బెస్ట్ ప్రాక్టీసెస్ (ఉత్తమ విధానాలు) విభాగంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చేపట్టిన 'స్వాభిమాన్' కార్యక్రమం అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షించింది. దివ్యాంగులు, వయో వృద్ధులు, మరియు ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శ్రీకాకుళం జిల్లాలో విజయవంతంగా అమలవుతున్న ఈ ప్రాజెక్టు గురించి ఆయన సవివరంగా ప్రెజెంటేషన్ ఇచ్చారు.

పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆలోచనల నుంచి పుట్టిన ఈ 'స్వాభిమాన్' కార్యక్రమాన్ని ఆగస్టు 16, 2024న ప్రారంభించారు. ప్రతి నెలా మూడవ శుక్రవారం శ్రీకాకుళం జెడ్పీ మీటింగ్ హాల్‌లో ప్రత్యేకంగా దివ్యాంగుల కోసమే ఈ గ్రీవెన్స్ (సమస్యల పరిష్కార) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎంతో ఆత్మగౌరవంతో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా ఈ వేదికను డిజైన్ చేశారు. ఇప్పటివరకు జరిగిన 19 స్వాభిమాన్ సెషన్లలో సుమారు 654 అర్జీలు రాగా, అందులో ప్రధానంగా సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి, సదరం సర్టిఫికెట్లు, మరియు బ్యాటరీ వాహనాలకు సంబంధించిన సమస్యలను అధికారులు ఎంతో వేగంగా పరిష్కరించారు.

ఈ 'స్వాభిమాన్' వేదికపై కేవలం అర్జీలు తీసుకోవడమే కాకుండా, అక్కడికక్కడే స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య పరీక్షలు కూడా నిర్వహించడం దీని ప్రత్యేకత. గతంలో వినికిడి లోపం




తదితర సమస్యల నిర్ధారణ కోసం దివ్యాంగులు విశాఖపట్నం దాకా వెళ్లాల్సి వచ్చేది. కానీ ఈ స్వాభిమాన్ చొరవతో, బోయింగ్ సంస్థ సీఎస్సార్ నిధుల ద్వారా శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రి లోనే 'బెరా' మిషన్‌ను ఏర్పాటు చేశారు. దీనివల్ల అక్కడికక్కడే పరీక్షలు చేసి, వేగంగా సదరం సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ, డీఆర్డీఏ , మరియు వైద్య ఆరోగ్య శాఖల మధ్య అద్భుతమైన సమన్వయం ఉండటం వల్లే ఇది సాధ్యపడిందని కలెక్టర్ వివరించారు.

దివ్యాంగులకు కేవలం ప్రభుత్వ పథకాలు ఇవ్వడమే కాకుండా, ఉపాధి కల్పించి సొంత కాళ్లపై నిలబడేలా చేయడం 'స్వాభిమాన్' సాధించిన అతిపెద్ద విజయం.

మిగతా 2లో...

## ఐదు దశాబ్దాల నిరీక్షణకు తెర

- 'శెట్టిపల్లి' భూ సమస్యకు శాశ్వత పరిష్కారం!

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో 'ఉత్తమ విధానాలు' విభాగంలో నాల్గవ బెస్ట్ ఇనిషియేటివ్‌గా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ 'శెట్టిపల్లి మోడల్ టౌన్‌షిప్' ప్రాజెక్టుపై అద్భుతమైన ప్రెజెంటేషన్ ఇచ్చారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న అత్యంత క్లిష్టమైన భూసమస్యలను 'ల్యాండ్ పూలింగ్ స్కీమ్' ద్వారా ఎలా పరిష్కరించాలో ఈ ప్రాజెక్టు ద్వారా ఆయన సవివరంగా అధికారులకు వివరించారు.

తిరుపతికి కూతవేటు దూరంలో, విమానాశ్రయం మరియు రైల్వే స్టేషన్‌కు అతి దగ్గరగా అద్భుతమైన రవాణా సదుపాయాలున్న ప్రాంతం ఈ శెట్టిపల్లి గ్రామం. సుమారు 636.38 ఎకరాల విస్తీర్ణమున్న ఈ గ్రామాన్ని 1948 చట్టం కింద ఇనామ్ ఎస్టేట్‌గా ప్రకటించి, 1979లో ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కలెక్టర్ తెలిపారు. అయితే, సెటిల్‌మెంట్ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో అక్కడ ఉంటున్న వారికి ఎటువంటి చట్టపరమైన హక్కులు, పట్టాలు దక్కలేదని ఆయన సభ ముందు ఉంచారు. ఐదు దశాబ్దాల పాటు ఎటువంటి చట్టబద్ధత లేకుండానే ఆ భూముల్లో క్రయవిక్రయాలు జరిగాయని, ఆ తర్వాత 2015-16లో ఈ భూములను రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ కింద చేర్చడంతో రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిచిపోయాయని ఆయన సమస్య తీవ్రతను విశ్లేషించారు.

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు జూలై 2024




నుంచి ప్రభుత్వం పలు దఫాలుగా చర్చలు జరిపి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని కలెక్టర్ వెంకటేశ్వర్ వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో భాగంగా మొత్తం భూమిలో సుమారు 223.63 ఎకరాలను లబ్ధిదారులకు కేటాయించి, 65 ఎకరాలను మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థకు అప్పగించామన్నారు. అలాగే పర్యాటక శాఖ కోసం 90 ఎకరాల భూమిని ప్రత్యేకంగా కేటాయించినట్లు తెలిపారు. అర్హులైన 823 మందికి కనీసం 2 సెంట్ల స్థలం వచ్చేలా మొత్తం 2,111 ప్లాట్లను లేఅవుట్‌లో రూపొందించామని ఆయన వివరించారు.

మిగతా 3లో...

# సింగపూర్ మోడల్‌పై ఏపీ దృష్టి



(మొదటి పేజీ తరువాయి)

సింగపూర్ పర్యటన ద్వారా విలువైన సమాచారాన్ని తెలుసుకోగలిగామని, దీన్ని ఏపీలో అమలు చేసే దిశగా ముఖ్యమంత్రికి తమ అనుభవాల్ని నివేదించామని మంత్రి తెలిపారు.

సింగపూర్ పర్యటన... పరిపాలన, డిజిటల్ గవర్నెన్స్, శాఖల మధ్య సమన్వయం, ప్రజాకేంద్రీకృత సేవలపై విలువైన అవగాహన కల్పించిందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆరుగురు సభ్యుల మంత్రివర్గ ప్రతినిధి బృందం ఏడు రోజుల పాటు సింగపూర్‌లో విస్తృత స్థాయి అధ్యయనం నిర్వహించిందన్నారు.

నిపుణుల నేతృత్వంలోని సమావేశాలు, మంత్రులతో చర్చలు, కేస్ స్టడీలు, సిమ్యులేషన్ వ్యాయామాలు, మౌలిక సదుపాయాల క్షేత్ర పర్యటనల ద్వారా పాలనా వ్యవస్థల అమలు తీరు ప్రత్యక్షంగా పరిశీలించినట్లు చెప్పారు.

"దార్శనికతకు క్రమశిక్షణతో కూడిన కాలపరిమితి అమలు జతకట్టినప్పుడే పాలన ఫలిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో నాయకత్వం, విజన్ ఉన్నాయి. ఇప్పుడు అమలు యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది" అని మంత్రి స్పష్టం చేశారు.

**'హోల్ ఆఫ్ గవర్నమెంట్' మోడల్ అధ్యయనం :** సింగపూర్‌లో శాఖల మధ్య నిరంతర సమన్వయం, డేటా సమీకరణ, రియల్‌టైమ్ మానిటరింగ్ ద్వారా ప్రజాసేవలు వేగంగా అందుతున్నాయని మంత్రి తెలిపారు. అక్కడి "హోల్-ఆఫ్-గవర్నమెంట్" విధానం ఆధారంగా రాష్ట్రంలో కూడా సమగ్ర జిల్లా పాలన వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రతిపాదించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ గృహ నిర్మాణ కాలనీల్లో ఆరోగ్య సేవలు, క్రీడా మైదానాలు, గ్రంథాలయాలు, ఆహార కేంద్రాలు, పౌర సేవలను ఏకీకృతం చేసిన కమ్యూనిటీ మౌలిక సదుపాయాల నమూనా ప్రతినిధి బృందాన్ని ఆకట్టుకుందని పేర్కొన్నారు.

**జురాంగ్ పోర్టు, ఆటోమేటెడ్ వ్యవస్థల పరిశీలన :** సింగపూర్‌లోని జురాంగ్ పారిశ్రామిక ప్రాంతం, ప్రపంచంలోనే అతిపెద్ద స్వయంచాలిత ఓడరేవులలో ఒకదాన్ని సందర్శించినట్లు మంత్రి తెలిపారు. అక్కడ కంటైనర్ రవాణా, లాజిస్టిక్స్ కార్యకలాపాలు స్వయంప్రతిపత్తి వ్యవస్థలు, కేంద్రీకృత కమాండ్ సెంటర్ల ద్వారా నిర్వహిస్తున్న తీరు అధ్యయనం చేసినట్లు చెప్పారు.

**వాతావరణ మార్పులు, విపత్తు నిర్వహణపై దృష్టి :** వాతావరణ మార్పులను తట్టుకునే పట్టణ ప్రణాళిక, నీటి నిర్వహణ, వరద నియంత్రణ, పచ్చదనం వంటి కార్యక్రమాలు సింగపూర్ ప్రత్యేకతగా నిలిచాయని మంత్రి పేర్కొన్నారు. మహమ్మారి వంటి విపత్తులు వచ్చినప్పుడు అనుసరించాల్సిన విధానాలు, అత్యవసర సన్నద్ధత, సాంకేతికత ఆధారిత పాలనపై అక్కడి అనుభవాలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. కోవిడ్ సమయంలో స్వదేశీ వ్యాక్సిన్ అభివృద్ధి, భారీ టీకా కార్యక్రమాలు, ఇతర దేశాలకు వైద్య సహాయం అందించిన భారత అనుభవాన్ని కూడా ప్రతినిధి బృందం సింగపూర్ అధికారులతో పంచుకున్నట్లు చెప్పారు.

**90 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రధానాంశాలు :** సమగ్ర జిల్లా పాలన, రియల్‌టైమ్ పర్యవేక్షణ వ్యవస్థలు, పౌర అభిప్రాయ సేకరణ యంత్రాంగాలు, ఏకీకృత ఫిర్యాదు పరిష్కార వేదికలు, శాఖల మధ్య సమన్వయం, డిజిటల్ ఆరోగ్య సేవలు, విపత్తు నిర్వహణ, సైబర్ నేరాల నియంత్రణ, న ఎ ా జ వ్యవసాయ ప్రోత్సాహం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. సింగపూర్ పరిమాణం, జనాభా ఆంధ్రప్రదేశ్‌తో భిన్నమైనప్పటికీ, అక్కడి ఉత్తమ పాలనా విధానాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా అనుసరిస్తే రాష్ట్రంలో ప్రజాసేవల సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అభిప్రాయపడ్డారు.

# తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్..!

(మొదటి పేజీ తరువాయి)

ఏవైనా పార్టీలు మద్దతు ఇస్తున్నాయా? అని అడిగినట్లు తెలుస్తోంది. ప్రమాణ స్వీకారం అనంతరం అసెంబ్లీలో బలం నిరూపించుకుంటామని గవర్నర్‌కు విజయ్ చెప్పడంతో సంతృప్తి చెంది ప్రభుత్వ ఏర్పాటుకు ఓకే చెప్పినట్లు సమాచారం.

తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటూ బుధవారం నాడు కూడా గవర్నర్‌ను విజయ్ కలిశారు. తన సహచరులు బుస్సీ ఆనంద్, అధవ్ అర్జున, సెంగోట్టయ్యన్ సహా పలువురితో కలిసి లోక్‌భవన్‌కు వెళ్లారు. గవర్నర్‌ను కలిసి తమ పార్టీ నుంచి గెలిచిన 107 (విజయ్ రెండు స్థానాల్లో గెలిచారు) మంది ఎమ్మెల్యేల జాబితాను అందించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతించాలని కోరారు.

అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు అవసరమని, వారందరి వివరాలను అందించాలని గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ స్పష్టం చేశారు. దీంతో లోక్‌భవన్ నుంచి విజయ్ వెనుదిరిగారు. ఈ పరిణామాల అనంతరం కాంగ్రెస్, వీసీకే పార్టీలు విజయ్‌కు మద్దతు తెలపడంతో సంఖ్యాబలం పెరిగింది. ఈరోజు గవర్నర్‌ను విజయ్ మరోసారి కలవగా ప్రభుత్వ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# డీఎంఈ పోస్టును సీనియారిటీ ప్రకారం భర్తీ చేయాలి

- **ఆరోగ్య శాఖ మంత్రికి ఏపీ ప్రభుత్వ వైద్యుల సంఘం విజ్ఞప్తి**
- **"పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ వైద్య శాఖలో పలు సంస్కరణలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, డీఎంఈ నియామకంలో కూడా సానుకూల నిర్ణయం తీసుకోవాలి."**
- **డాక్టర్ జయధీర్ , రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ ప్రభుత్వ వైద్యుల సంఘం**


**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పోస్టును సీనియారిటీ ప్రకారం భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు విజ్ఞప్తి చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జయధీర్ ప్రకటన విడుదల చేశారు. డీఎంఈ పదవి చాలా సంవత్సరాలుగా ఇన్‌చార్జి పరిపాలనలో కొనసాగుతోందని, అడిషనల్ డైరెక్టర్ హోదాలో రెండేళ్లు పూర్తి చేసిన అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని వారు వివరించారు.

ప్రస్తుతం పలువురు అడిషనల్ డైరెక్టర్లు రెండేళ్ల సేవా కాలాన్ని పూర్తి చేసి అ-ర్హత సాధించిన నేపథ్యంలో, ప్రభుత్వం ఈ అంశంపై తక్షణ నిర్ణయం తీసుకోవాలని సంఘం కోరింది.

వైద్య విద్యా వ్యవస్థ బలోపేతానికి శాశ్వత డీఎంఈ నియామకం అత్యవసరమని, సీనియారిటీ ఆధారంగా నియామకం చేపట్టడం ద్వారా పరిపాలనలో స్థిరత్వం ఏర్పడుతుందని వారు నొక్కిచెప్పారు.

# మంత్రి కందుల దుర్గేష్ చొరవతో నిడదవోలు గడ్డపై ఆధ్యాత్మిక పరిమళం

**నిడదవోలు(జర్నలిస్ట్ ఫైల్) :** ధర్మ పరిరక్షణే ధ్యేయంగా నిడదవోలు నియోజకవర్గంలోని పుణ్యక్షేత్రాలకు మహర్దశ పట్టనుంది. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ ప్రత్యేక కృషితో నియోజకవర్గంలోని పలు దేవాలయాల అభివృద్ధికి పరిపాలన అనుమతులు మంజూరయ్యాయి. భగవంతుని సేవలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీవాణి ట్రస్ట్ నిధులతో ఎస్సీ/ఎస్టీ/బీసీ కాలనీల్లో భజన మందిరాల నిర్మాణానికి అనుమతులు లభించాయి. అందులో భాగంగా పెరవలి మండలం నడుపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో ఉన్న శ్రీ దుర్గా మాత దేవాలయానికి 5 సెంట్ల స్థలం, రూ. 10 లక్షలు, పెరవలి మండలం మల్లేశ్వరం గ్రామంలోని బీసీ కాలనీలో ఉన్న శ్రీ వినాయక స్వామి ఆలయానికి 10 సెంట్ల స్థలం, రూ. 20 లక్షలు, ఉండ్రాజవరం మండలంలోని పాలంగి గ్రామంలో బీసీ కాలనీలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవాలయానికి 11 సెంట్ల స్థలం, రూ. 20 లక్షల నిధులు కేటాయిస్తూ దేవాదాయశాఖ పరిపాలన అనుమతులు జారీ చేయబడ్డాయని మంత్రి కందుల దుర్గేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే గోదావరి పుష్కరాల నాటికి పుణ్యక్షేత్రాలన్నింటినీ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, భక్తులకు సకల సౌకర్యాలు



కల్పించడమే తమ ప్రథమ కర్తవ్యమని మంత్రి పేర్కొన్నారు. ఈ పుణ్య కార్యానికి సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలకు మంత్రి కందుల దుర్గేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నిర్ణీత కాల వ్యవధిలోగా, ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం అత్యున్నత నాణ్యతతో ఈ నిర్మాణాలను పూర్తి చేసి భక్తులకు అంకితం చేస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. భగవంతుని సేవలో భాగంగా సామాన్య భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచడమే లక్ష్యంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో నిడదవోలు ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లనుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

**మల్లేశ్వరం విఘ్నేశ్వరుడి ఆలయానికి మహర్దశ..**

నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధిపై తనదైన ముద్ర వేస్తున్న రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో పెరవలి మండలం మల్లేశ్వరం బీసీ కాలనీలోని శ్రీ వినాయక స్వామి ఆలయ పునర్నిర్మాణానికి 10 సెంట్ల స్థలం మరియు 20 లక్షల రూపాయల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, మల్లేశ్వరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, జనసేన నాయకులు కోటిపల్లి మురళీ కృష్ణ, మేడిచర్ల భాస్కర శివ కుమార్ లు అమరావతిలోని వెలగపూడి సచివాలయానికి వచ్చారు. మంత్రి దుర్గేష్‌ని స్వయంగా కలిసి తమ గ్రామంపై ప్రత్యేక మక్కువతో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో చర్చించి నిధులు మంజూరు చేయించినందుకు గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థకు చేరిన ఆలయాన్ని పునర్నిర్మించాలని గ్రామస్తులు విన్నవించిన వెంటనే మంత్రి దుర్గేష్ స్పందించి ఇచ్చిన మాట ప్రకారం నిధులు విడుదల చేయించి తన నిబద్ధతను చాటుకున్నారని నేతలు కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధిపై కొందరు చేస్తున్న అనవసర విమర్శలకు, ఇటువంటి అభివృద్ధి పనులే గట్టి సమాధానమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. జనసేన పార్టీ తరపున మరియు కూటమి పక్షాన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతున్న మంత్రి దుర్గేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ను వారు శాలువాతో సత్కరించారు. మంత్రి ప్రత్యేక దృష్టితో రాబోయే రోజుల్లో మల్లేశ్వరం వినాయక స్వామి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబు కానుండటంతో గ్రామ ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గుంటూరు మిర్చి బ్రాండ్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావాలి

- **స్పైసెస్ బోర్డు చైర్‌పర్సన్ సంగీత విశ్వనాథన్**




**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు రైతులు, ఎగుమతిదారులకు ఆధునిక సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని జాతీయ స్పైసెస్ బోర్డు చైర్‌పర్సన్, హైకోర్టు అడ్వకేట్ సంగీత విశ్వనాథన్ పేర్కొన్నారు. స్పైసెస్ బోర్డు మెంబర్ కొత్తూరి వెంకట సుబ్బారావు అధ్యక్షతన గురువారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గుంటూరు మిర్చి యార్డ్, స్పైసెస్ పార్క్ అభివృద్ధి, రైతుల సమస్యలు, ఎగుమతుల విస్తరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గుంటూరు మిర్చి మార్కెట్, స్పైసెస్ పార్క్ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకోవడానికి సంగీత విశ్వనాథన్ గుంటూరుకు వచ్చినట్లు కొత్తూరి వెంకట సుబ్బారావు తెలిపారు.

సంగీత విశ్వనాథన్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మిర్చి సాగులో గుంటూరు ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు. కష్టపడి పనిచేసే రైతులు, చురుకైన ఎగుమతిదారుల వల్ల గుంటూరు మిర్చి భారత వ్యవసాయ ప్రతిభకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అస్థిరతలు, సరఫరా వ్యవస్థలో అంతరాయాలు, ఆర్థిక అనిశ్చితులు ఉన్నప్పటికీ భారతీయ మసాలా దినుసుల ఎగుమతులు స్థిరంగా వృద్ధి చెందుతున్నాయని చెప్పారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నాణ్యత, ట్రేసబిలిటీ, స్థిరత్వం, విలువ ఆధారిత ఉత్పత్తులు మరియు అంతర్జాతీయ మార్కెట్ విస్తరణకు ప్రాధాన్యం పెరిగిందన్నారు. డిజిటలైజేషన్, మెరుగైన రవాణా వ్యవస్థ, రైతు కేంద్రిత పథకాలు, ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా రైతులు, ఎగుమతిదారులు మరింత బలపడుతున్నారని తెలిపారు.

మహిళల రిజర్వేషన్ బిల్లు దేశ నిర్మాణంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొంటూ మహిళలకు నాయకత్వ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

మిర్చి రంగం బలోపేతానికి ఆధునిక ప్రాసెసింగ్ యూనిట్లు, టెస్టింగ్ ల్యాబ్‌లు, ప్యాకేజింగ్ కేంద్రాలు, గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలతో ప్రపంచ స్థాయి సమగ్ర స్పైస్ పార్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. అవశేష రహిత, స్థిరమైన మిర్చి సాగును ప్రోత్సహించడంతో పాటు గుంటూరు మిర్చికి జీఐ బ్రాండింగ్, ట్రేసబిలిటీ, అంతర్జాతీయ మార్కెటింగ్‌ను మరింత విస్తరించాలని అభిప్రాయపడ్డారు.

కొత్తూరి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ఏఐ ఆధారిత వ్యవసాయం, ప్రెసిషన్ అగ్రికల్చర్, వాతావరణ మార్పులకు తట్టుకునే సాగు విధానాలను రైతులకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎంఎస్‌ఎంఈ ఎగుమతిదారులకు సులభ రుణాలు, ప్రత్యేక ఎగుమతి కారిడార్లు, వేగవంతమైన పోర్ట్ క్లియరెన్స్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని కోరారు.

బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ దుగ్గిరాల పసుపు మార్కెట్ ఒకప్పుడు దేశంలోనే అతిపెద్ద మార్కెట్‌గా నిలిచిందని గుర్తుచేశారు. గతంలో లక్ష ఎకరాల్లో పసుపు సాగు జరిగేదని, ప్రస్తుతం నేల సారం తగ్గిపోవడంతో దిగుబడులు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన విత్తనాలు, ఆధునిక సాగు పద్ధతులు, రైతులకు అవగాహన కార్యక్రమాల ద్వారా పసుపు ఉత్పత్తిని మళ్లీ అభివృద్ధి చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ శాఖతో పాటు స్పైసెస్ బోర్డు కూడా భాగస్వామ్యం అవుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో ఎగుమతిదారులు తోట రామకృష్ణ, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవి సుబ్బారావు, కొత్తూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సుభిక్ష భారత నిర్మాణానికి బీజేపీకే ముస్లింల మద్దతు

- **ఓటు బ్యాంక్ రాజకీయాలకు దూరంగా జాతీయవాద ముస్లింలు**
- **బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా**



**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) :** పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సాధించిన విజయం జాతీయవాద భావజాలానికి నిదర్శనమని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 207 స్థానాల్లో విజయం సాధించడం దేశ ప్రజల్లో పార్టీపై పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. మైనారిటీలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా బీజేపీకి ప్రజలు మద్దతు ఇవ్వడం గమనార్హమని చెప్పారు.

ఆపరేషన్ సింధూర్‌కు ఏడాది పూర్తైన సందర్భంగా ప్రధాని చీుతీవఅంతీు వీశీఅఱ తీసుకున్న చర్యలు దేశ భద్రత పట్ల ఆయన నిబద్ధతను చాటాయని అన్నారు. దేశ ప్రయోజనాల విషయంలో బీజేపీ ఎప్పుడూ రాజీపడదని స్పష్టం చేశారు.

ఇప్పటి వరకు తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుందని విమర్శించారు. బంగ్లాదేశ్ చొరబాట్లు, అక్రమ కార్యకలాపాలపై కఠిన వైఖరి అవలంబించిన బీజేపీకి పశ్చిమ బెంగాల్ ముస్లింలు మద్దతుగా నిలిచారని తెలిపారు.

దేశ అభివృద్ధి, సుభిక్షత కోసం ముస్లింలు బీజేపీకి అండగా నిలుస్తున్నారని, "సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్" సిద్ధాంతంతో పార్టీ ప్రతి వర్గ అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా మైనార్టీలు బీజేపీకి మరింత దగ్గరవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

జీరో స్థాయి ఓటింగ్ శాతం నుంచి 207 స్థానాల విజయానికి చేరుకోవడం వెనుక జాతీయవాదమే ప్రధాన కారణమన్నారు. ముస్లింలను ఓటు బ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించే పార్టీలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు.

ప్రధాని మోదీ నాయకత్వానికి మైనార్టీలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, రాబోయే ఎన్నికల్లో మైనార్టీలకు బీజేపీ తగిన అవకాశాలు కల్పిస్తుందని సయ్యద్ బాషా తెలిపారు. "ఒకే భారత్‌లో అన్ని మతాలు, కులాలు శాంతియుతంగా జీవిస్తున్నాయంటే అందుకు మన సైనికులు, ప్రధాని మోదీ నాయకత్వమే కారణం" అని పేర్కొన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో ఫైరోజ్ ఖాన్, పఠాన్ షర్మిలా, షేక్ రకీబ్, హేమంత్ జైన్, దుర్బేసుల మీరవలి, దుర్బేసుల హుస్సేన్, కె ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి యువతకు స్ఫూర్తి ప్రదాత

- **బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా**




**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య సమరంలో చేసిన పోరాటం దేశ యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుందని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సయ్యద్ బాషా మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడని అన్నారు. బ్రిటిష్ పాలకులపై ఆయన సాగించిన పోరాటం, గిరిజనుల హక్కుల కోసం చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు.

దేశభక్తి, ధైర్యసాహసాలు, త్యాగనిరతి కలిగిన అల్లూరి యువతకు ఆదర్శప్రాయుడని చెప్పారు. ఆయన మాటలు, ఆశయాలు ప్రతి ఒక్కరిలో దేశసేవ భావనను పెంపొందిస్తాయని తెలిపారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భీమవరంలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా స్వాతంత్ర్య సమరయోధుల పట్ల దేశ గౌరవాన్ని చాటారని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించడంలో, వారి సేవలను ప్రజలకు తెలియజేయడంలో భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి పవన్ జీ తదితరులు పాల్గొన్నారు.

# నార్ల వెంకటేశ్వరరావు ఆడిటోరియంకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ) :** నగరంలోని బృందావన్ గార్డెన్స్ పరిధిలో దాదాపు మూడు దశాబ్దాలుగా నిలిచిపోయిన నార్ల వెంకటేశ్వరరావు ఆడిటోరియం ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో ప్రాజెక్టు అభివృద్ధి, నిర్మాణ పనులు చేపట్టేందుకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ జి. ఓ. ఆర్. టి నెం. 531 ద్వారా అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ ప్రాజెక్టును అత్యధిక బిడ్ దాఖలు చేసిన సంస్థకు అప్పగించేందుకు, అలాగే గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌తో కన్సెషన్ ఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది.

గుంటూరు నగరంలో సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలకు ఈ ఆడిటోరియం కీలక వేదికగా మారుతుందని, ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చెందనున్న ఈ నిర్మాణం నగర ప్రతిష్టను మరింత పెంచుతుందని పెమ్మసాని పేర్కొన్నారు.

ప్రాజెక్టు సాధనలో ఎమ్మెల్యే గల్లా మాధవి, మాజీ మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) కీలక పాత్ర పోషించారని, అనుమతుల విషయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రి పి. నారాయణ కృషిచేశారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌తో పాటు సంబంధిత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పశ్చిమబెంగాల్ అసెంబ్లీ రద్దు

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమ బెంగాల్ బీజేపీ చీఫ్ సమీక్ భట్టాచార్య ప్రకటించారు.

మరోవైపు ముఖ్యమంత్రి అభ్యర్థిపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీపై ఘన విజయం సాధించిన సువేందు అధికారిని ముఖ్యమంత్రిగా నియమిస్తారనే ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోంది. ఇంకోవైపు ఈ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో ఎన్నికల సంఘంపై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. అసలు విలన్ ఈసీ అంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవికి తాను రాజీనామా చేసే ప్రసక్తే లేదంటూ ఆమె భీష్మించుకున్నారు.

బెంగాల్ అసెంబ్లీ కాలపరిమితి గురువారం ముగియనుంది. అయినా సీఎం పదవికి మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో గత ప్రభుత్వాన్ని రద్దు చేస్తున్నట్లు గవర్నర్ ఆర్. ఎన్. రవి ప్రకటించారు.

# ఐదు దశాబ్దాల నిరీక్షణకు తెర

(మొదటి పేజీ తరువాయి)

ఎవరికీ ఎలాంటి అన్యాయం జరగకుండా, పూర్తి పారదర్శకతతో ప్లాట్లను కేటాయించడానికి 'ఈకాం', 'ఎంట్రో ల్యాబ్స్' సహకారంతో 'ఈ-డిప్' (ఎలక్ట్రానిక్ లాటరీ) విధానాన్ని తీసుకొచ్చామని కలెక్టర్ సభకు తెలిపారు. జనవరి 15, 2026న ముఖ్యమంత్రి వర్యులు స్వయంగా ఈ ఆన్‌లైన్ విధానాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. ఈ ప్లాట్లకు సంబంధించి లబ్ధిదారులు చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటీని కూడా ప్రభుత్వమే పూర్తిగా మాఫీ చేసిందని పంచుకున్నారు.

ఈ బృహత్తర ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు పడుతున్న శ్రమను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. 'తుడా' ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, తిరుపతి అర్బన్, రూరల్, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం 7:30 నుంచి 10:30 వరకు, తిరిగి సాయంత్రం 6:00 నుంచి 9:00 గంటల వరకు ప్రత్యేక వేళల్లో రిజిస్ట్రేషన్లు చేస్తున్నామన్నారు. రోజూ సగటున 200 ప్లాట్ల చొప్పున ఇప్పటికే 1,302 ప్లాట్ల రిజిస్ట్రేషన్లు విజయవంతంగా పూర్తయ్యాయని ఆయన సగర్వంగా చెప్పారు.


మౌలిక సదుపాయాల అభివృద్ధి విషయానికొస్తే, 'తుడా'కు ఇచ్చిన 65 ఎకరాల ద్వారా సమకూరే సుమారు 250 కోట్ల రూపాయల నిధులతో ఈ టౌన్‌షిప్‌లో అద్భుతమైన వసతులు కల్పిస్తున్నామన్నారు. విశాలమైన సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ), తాగునీటి సరఫరా, విద్యుత్ సబ్‌స్టేషన్, మరియు గోవింద ధామం లాంటి సదుపాయాలతో పాటు 100 అడుగుల రోడ్డు అనుసంధానం కల్పిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

ఈ 'శెట్టిపల్లి మోడల్ టౌన్‌షిప్' ద్వారా ప్రజల కల నెరవేరడమే కాకుండా, లబ్ధిదారులకు సుమారు 1100 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు సమకూరాయని కలెక్టర్ స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ ఫీజుల మాఫీ ద్వారా ప్రజలకు 16.25 కోట్ల రూపాయల మేర లబ్ధి చేకూరిందని, అలాగే పర్యాటక శాఖకు ఇచ్చిన 90 ఎకరాల వల్ల ప్రభుత్వానికి 400 కోట్ల రూపాయల విలువైన ఆస్తి దక్కిందని ఆయన గణాంకాలతో వివరించారు.

దశాబ్దాలుగా ఉన్న సమస్యను పరిష్కరించడానికి రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే మరియు మున్సిపల్ శాఖలు ఒకే తాటిపైకి వచ్చి అద్భుతమైన సమన్వయంతో పనిచేశాయని ఆయన కొనియాడారు. సరైన ప్రణాళిక, మౌలిక సదుపాయాల కల్పనపై భరోసా ఇస్తే ప్రజలు భూసమీకరణకు ఎంత స్వచ్ఛందంగా ముందుకు వస్తారో ఈ ప్రాజెక్టు నిరూపించిందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి వివాదాల్లో ఉన్న ఇతర భూసమస్యల పరిష్కారానికి ఈ శెట్టిపల్లి ప్రాజెక్టు ఒక అత్యుత్తమ ఆదర్శ నమూనాగా నిలుస్తుందని వివరిస్తూ డాక్టర్ వెంకటేశ్వర్ గారు తన ప్రెజెంటేషన్ ముగించారు.

## ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ పర్యటన

- నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీస్సులు



ఖమ్మం, మే 07(జర్నలిస్ట్ ఫైల్): ఖమ్మం నగరంలో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. చింతకాని మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన వడ్లమూడి సత్యనారాయణ--సుభద్రల కుమార్తె వనజ వివాహం, బోనకల్ మండలం రామాపురం గ్రామానికి చెందిన తాత సావిత్రి కుమారుడు గోపీనాథ్‌తో ఖమ్మంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు హాజరైన నామ నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని రోటరీ నగర్‌లో జక్కంపూడి వీరభద్రరావు--నిర్మల



నివాసంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. ఇటీవల వివాహం జరిగిన వారి కుమారుడు, కోడలను దీవించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మోరంపూడి ప్రసాదరావు, గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణప్రసాద్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దోస్త్ ప్రవేశాలు



ఖమ్మం,మే 07 (జర్నలిస్ట్ ఫైల్) :2026-27 వార్షిక విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ దోస్త్ ద్వారా డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరే ప్రక్రియ కొనసాగు తున్నదని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడత ప్రవేశాల ఆన్లైన్ నేడు గురువారం తో ముగియనున్నదని, వెబ్ ఆప్షన్స్ 8వరకు పెట్టకోవచ్చని, అదేవిధంగా రెండవ విడత ఈనెల 15నుంచి ప్రారంభమౌతుందని వెల్లడించారు.మొదటి విడతలో ఆన్లైన్ చేయని వారు రెండవ విడత లో చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.ఇతర వివరాలకు కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ సలీం పాషాను, టెక్నికల్ అసిస్టెంట్ యాలాద్రి ని సంప్రదించాలని సూచించారు.

## పెంచిన గ్యాస్ సిలిండలను వెంటనే తగ్గించాలని సిపిఐ నిరసన



(జర్నలిస్ట్ ఫైల్) సంగారెడ్డి ప్రతినిధి: సదాశివపేట కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో కమర్షియల్ మరియు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లపై పై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ఈరోజు సిపి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం. తాజుద్దీన్ మాట్లాడుతూ కేంద్రం తన ఇష్టానుసారంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లపై భారీగా ధరలు పెంచి మధ్యతరగతి ప్రజానీకానిపై భారం మోపింది మోపిన భారాన్ని కేంద్రం ఇప్పటికైనా వెనక్కి తీసుకోవాలని సిపిఐ కేంద్ర ప్రభుత్వన్నీ డిమాండ్. చేస్తుంది . అంతర్జాతీయ మార్కెట్లో గ్యాస్ చమలు పెరుగుతే అట్టి భారాన్ని ప్రజలపై రుద్దుతుంద మరో ప్రక్క అంతర్జాతీయ మార్కెట్లో గ్యాస్ చమురు ధరలు తగ్గినప్పుడు ఏమాత్రం తగ్గించదు తమకేమి తెలియనట్టు వ్యవహరిస్తుంది కేంద్రం తమ దొంగ నీతిని ప్రదర్శిస్తూ డబుల్ గేమ్ ఆడుతుంది ప్రజలపై మోపిన భారాలని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ కేంద్రాన్ని డిమాండ్ చేస్తుంది . ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి షఫీ.సాధకలి.ముస్తఫా. యాకుబ్ అలీ.పూలమ్మ తస్లిమ్. గోరిబీ.తదితరులు పాల్గొన్నారు

## బోనకల్‌లో తాగునీటి సమస్యకు పరిష్కారం దిశగా కీలక అడుగు

7వ వార్డులో కొత్త బోర్ పాయింట్ ఏర్పాటు పనులకు శ్రీకారం



బోనకల్,(జర్నలిస్ట్ ఫైల్):బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మరో ముఖ్యమైన చర్యగా, బుధవారం బోనకల్ గ్రామంలోని 7.వ వార్డులో కొత్త బోర్ పాయింట్ ఏర్పాటు చేసి బోరింగ్ పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి నీ అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ముందుకు తీసుకెళ్లింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి బానోతు జ్యోతి కొండ, వార్డ్ సభ్యులు, వార్డ్ ఇన్‌చార్జులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని పనులను ప్రారంభించారు. వారు బోర్ పాయింట్ వద్ద ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, పనులు విజయవంతంగా పూర్తవాలని ఆకాంక్షించారు. గ్రామంలో పెరుగుతున్న నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు నిరంతర మంచినీటి సరఫరా కల్పించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం



అత్యంత అవసరమని, అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఏడవ వార్డు సభ్యులు షేక్ మేరా సాహెబ్, మరిదు శేషు, ఉప్పర శ్రీను, గంగుల పుల్లయ్య, జరుపల శివకృష్ణ, అంతోటి రవి ప్రసాద్, షేక్ బాజీ, గద్దె రామారావు, గంగుల శ్రీను, ధారావత్ బాలకృష్ణ, మూ మూడవత్ శివ సాయి, గద్దె గోపి, అంతటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.గ్రామపంచాయతీ చేపడుతున్న ఈ చర్యను స్థానికులు అభినందిస్తూ, త్వరితగతిన పనులు పూర్తి చేసి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# 23వ డివిజన్ అభివృద్ధికి చిరునామా మక్బూల్ సేవలు అభినందనీయం

- పువ్వాడ అజయ్ అడుగుజాడల్లో ప్రజాసేవకు కొత్త నిర్వచనం ఇచ్చిన నేత
- అభినందన సభలో శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘన సత్కారం
- అభినందన సభలో ప్రత్యేక ఆకర్షణగా ఐదేళ్ల ప్రజాసేవ ఫోటో ఎగ్జిబిషన్
- నా శ్వాస ఉన్నంతవరకు గులాబీ జెండా నీడలోనే ఉంటా : ఎస్.కె. మక్బూల్"




ఖమ్మం, మే 07 (జర్నలిస్ట్ ఫైల్) : 23వ డివిజన్ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందిన మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్ సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆయన పదవీకాలం ముగిసిన సందర్భంగా ముస్తఫానగర్ కమ్యూనిటీ హాల్‌లో ఘన అభినందన సభ నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా హాజరై పుష్పగుచ్ఛాలు, శాలువాలతో మక్బూల్‌ను సత్కరించారు. సభ అంతా అభిమానంతో, భావోద్వేగంతో నిండిపోయింది. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ ఆర్ జే సీ కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ 23వ డివిజన్‌ను అభివృద్ధి దిశగా నడిపించిన నాయకుడు మక్బూల్ అని ప్రశంసించారు. రాజకీయాల్లో వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతూ, ప్రజల సంక్షేమాన్నే ధ్యేయంగా తీసుకుని పనిచేసిన ఆయన సేవలు అభినశీదనీయమని పేర్కొన్నారు.కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రజలకు అండగా నిలిచి ఉచిత మందుల పంపిణీ, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, అంగన్‌వాడీల అభివృద్ధి, పార్కుల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ ద్వారా నిరుద్యోగ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడంలో మక్బూల్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు.అనంతరం మాజీ కార్పొరేటర్ షేక్ మక్బూల్ మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. 'నా కుటుంబానికి ఎంత ప్రాధాన్యత ఇస్తానో, నా డివిజన్ ప్రజలకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తాను. ప్రజల ఆశీస్సులు, నాయకుల ప్రోత్సాహమే నా రాజకీయ ప్రస్థానానికి బలం,' అని పేర్కొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతోనే అనేక ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపట్టగలిగానని చెప్పారు.'నేను పార్టీ మారే ప్రసక్తే లేదు. నా శ్వాస ఉన్నంతవరకు గులాబీ జెండా నీడలోనే కొనసాగుతాను,' అంటూ బీఆర్ఎస్ పట్ల తన నిబద్ధతను స్పష్టం చేశారు. ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటానని, పదవి ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేయడం ఆపబోనని హామీ ఇచ్చారు. మాజీ కార్పొరేటర్ షేక్ మక్బూల్ అభినందన సభలో ఏర్పాటు చేసిన 23వ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు చెందిన ఫోటో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మక్బూల్ స్నేహితులు , బిఆర్ ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, ఫయాజ్, షేక్ ఇస్మాయిల్, గద్దం లింగమూర్తి, సభాధ్యక్షులు రాంరెడ్డి, లియావత్ అలీ, కన్నోజు కిరణ్ కుమార్, సయ్యద్ షఫీ, స్థానిక బి ఆర్ఎస్ నాయకులు ఎస్ కే ఇలియాస్, ఎస్కే లాల, కరీముల్లా, సలీం, అజ్జు, 21 వ డివిజన్ అధ్యక్షులు ఉస్మాన్, మునాఫ్, జాకీర్, ఎంపీజే అధ్యక్షులు ఖాసిం విశ్రాంత డ్రైవర్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు హకీమ్, బి ఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ షకీనా, నసీర్, మహిళ సంఘం నేతలు ఎల్ ఝాన్సీ, సలీమా బేగం, జ్యోతి, విమల, ఆర్సీ మహేశ్వరి, బతుకమ్మ, శ్రీలత, రాణి, సీనియర్ జర్నలిస్టు మాజీ కార్పొరేటర్ బంధువు షేక్. జానిపాషా, మరో సీనియర్ జర్నలిస్ట్, ఫెడరేషన్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు టి ఎస్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో బాగంగా



సంగారెడ్డి ప్రతినిధి మే 07 (జర్నలిస్ట్ ఫైల్) : బుధవారం నాడు, రైతు వారోత్సవాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ, సదాశివపేట ఆధ్వర్యంలో చేయడం జరిగినది.ఈ సమావేశంలో మార్కెట్ కమిటి, వైస్ చైర్మన్ శ్రీయుత కంది కృష్ణ , డైరెక్టర్ శివకుమార్ ,సయ్యద్ యూసఫ్ ,విశ్వనాథ్ కళావతి ,అగ్రికల్చర్ ఏ.శీ రమేష్ , మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది,ఖరీదు దారులు, కమీషన్ ఏజెంట్లు రైతులు, హమాలీలు పాల్గొనడం జరిగినది.

## త్రివేణి 10త్ స్టేట్ టాపర్స్ ను అభినందించిన రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




ఖమ్మం, మే 07 (జర్నలిస్ట్ ఫైల్) : ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయి లో 595 మార్కు లు సాధించిన త్రివేణి విద్యార్థిని ఎల్ నేహా, 586 మార్కులు సాధించిన హరిచందన,హర్షవర్ధన్ 585 మార్కులు సాధించిన దేవీ వెంకట సాయి,583 మార్కులు సాధించిన రోహన్ సాయి, అఖిల్,582 మార్కులు సాధించిన శ్యామ్ శ్రీ, రిషిత, 581 మార్కులు సాధించిన సాయి దీక్షిత్, రోహిత్ కృష్ణ,తదితర రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందిస్తూ భవిష్యత్తులో కూడా త్రివేణి విద్యార్థులు దిన దిన ప్రవర్ధమానం గా వెలుగొందాలని,విద్యార్థులందరినీ అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని,ఆవిధంగా వారిని తీర్చిదిద్దాలని యాజమాన్యానికి సూచించారు. విద్యార్థిని విద్యార్థులను మంత్రి పొంగులేటి అభినందించడం పట్ల పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత కర్ణకు మాతృవియోగం

- హేమలతకు నివాళులర్పించిన భాగం, దండి, పలువురు నేతలు



ఖమ్మం రూరల్, (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం రూరల్ మండలంలోని గూడూరుపాడు గ్రామానికి చెందిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్‌కు మాతృవియోగం జరిగింది. ఆయన తల్లి సిద్ధినేని హేమలత (68) గుండెపోటుతో ఇంటి వద్ద బుధవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతురాలికి ముగ్గురుకుమారులుఉన్నారు.నివాళులర్పించిన వారిలో జిల్లా



సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు, సింగ్ నరసింహారావు, తాటి వెంకటేశ్వర్లు, తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు మడుపల్లి లక్ష్మణ్, మహిళా జిల్లా నాయకురాలు పోటు కళావతి, ఏపూరి లతాదేవి, తాటి నిర్మల, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, గ్రామ సర్పంచ్ పుచ్చకాయల శ్రీదేవి కమలాకర్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి బూర మనోజ్, సిపిఐ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం అభివృద్ధిపై మేయర్ పునుకొల్లు నీరజ మార్క్

- ఐదేళ్లలో రూ 4000 కోట్ల నిధులతో సమాగాభివృద్ధికి ప్రత్యేక కృషి
- విలేకరుల సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ




ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో రూ 4000 వేల కోట్ల రూపాయల నిధులతో సమాగాభివృద్ధికి ప్రత్యేక కృషి చేశామని ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఉప మేయర్ ఫాతిమా జోహార తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నగర అభివృద్ధిపై విస్తృతంగా వివరించారు. గత ఐదేళ్లలో ఖమ్మం నగరం మున్సిపాలిటీ స్థాయి నుంచి ఆధునిక కార్పొరేషన్‌గా రూపుదిద్దుకుందని తెలిపారు.మేయర్ మాట్లాడుతూ తమ పాలనలో కార్పొరేషన్ భవనం నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించామని చెప్పారు. లకారం ట్యాంక్‌బండ్ అభివృద్ధితో నగరానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యుజిడి) పనులు వందల కోట్ల వ్యయంతో చేపట్టి తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు.విద్య, వైద్య రంగాల్లో కూడా పురోగతి సాధించినట్లు తెలిపారు. స్వామి నారాయణ పాఠశాల, మెడికల్ కాలేజీ వంటి ప్రాజెక్టులు నగరానికి ఉపయోగపడుతున్నాయని చెప్పారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రూ.150 కోట్లతో మోడల్ మార్కెట్ నిర్మాణం కొనసాగు తుండగా, ప్రతి డివిజన్‌లో రూ.10--12 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. విలీన గ్రామాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.ఆధ్యాత్మిక, సాంస్కృతిక అభివృద్ధిలో భాగంగా రఘునాధపాలెంలో ఇస్కాన్ ఆలయం, అల్లీపురంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణ పనులు కొనసాగు తున్నాయని చెప్పారు. అలాగే లకారం ట్యాంక్‌బండ్ వద్ద శిల్పారామం, ఖమ్మం కోట వద్ద రోప్‌వే ప్రాజెక్టులను చేపట్టినట్లు వెల్లడించారు.నగరంలో పెట్ పార్క్ ఏర్పాటు చేయడం కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. గ్రీనరీ పెంపుపై దృష్టి సారించి నగరమంతా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచినట్లు తెలిపారు. పార్కుల్లో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తున్నామని చెప్పారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నాయకత్వంలో ఖమ్మం అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని, ఆయన సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. నగరంలో రోడ్ల విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వేగంగా జరుగుతున్నాయని, ప్రజల సహకారంతో మరిన్ని పనులు చేపడతామని పేర్కొన్నారు.గత ఐదేళ్లలో దాదాపు రూ.4000 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, పార్టీలకు అతీతంగా కార్పొరేషన్ పాలకవర్గం ఏకగ్రీవంగా పనిచేసిందని మేయర్ తెలిపారు. పరిశుభ్రతలో ఖమ్మం ముందంజలో ఉందని, దీనికి శానిటేషన్ కార్మికుల కృషి ముఖ్య కారణమని వారిని అభినందించారు.ఖమ్మం నగరం తెలంగాణలో అభివృద్ధిలో ముందంజలో నిలుస్తోందని, హైదరాబాద్ తర్వాత కీలక స్థానంలో ఎదుగుతోందని మేయర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఎర్రని వెలుగులతో థలసేమియా బాధితులకు భరోసా

--- 'లైట్ అప్ రెడ్' పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ దివాకర టి.ఎస్, డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి




ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : రక్తం లేక వాడిపోతున్న తలసేమియా చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతి ఒక్కరూ మానవత్వంతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు. మే 8న 'ప్రపంచ తలసేమియా దినోత్సవం' నిర్వహించనున్న సందర్భంగా ఖమ్మం తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ రూపొందించిన 'లైట్ అప్ రెడ్' అవగాహన పోస్టర్‌ను ఆయన బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కురపాటి ప్రదీప్ కుమార్ కలెక్టర్‌ను కలిసి, హైదరాబాద్, ఖమ్మం కేంద్రాల ద్వారా వందలాది మంది బాధితులకు తాము అందిస్తున్న ఉచిత రక్తమార్పిడి సేవలు, వైద్య సహాయం గురించి వివరించారు. తలసేమియా రహిత సమాజం కోసం సొసైటీ చేస్తున్న కృషిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, వారి సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ తలసేమియా బాధితులకు సమాజం అండగా ఉందనే ధైర్యాన్ని ఇచ్చేందుకు ఈసారి వినూత్నంగా 'లైట్ అప్ రెడ్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మే 7, 8 తేదీల సాయంత్రం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, ఇళ్లను ఎరుపు రంగు విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ ఎర్రని కాంతులు బాధితుల పట్ల మన సంఘీభావాన్ని చాటడమే కాకుండా, వ్యాధి నివారణపై ప్రజల్లో గొప్ప ఆశను, అవగాహనను కలిగిస్తాయని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలంతా స్వచ్ఛందంగా ఈ పిలుపునకు స్పందించి, ఎర్రని దీపాలు వెలిగించి బాధితుల కుటుంబాల్లో భరోసా నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్



ఖమ్మం, మే 07 (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 50, 53వ డివిజన్లలో అభివృద్ధి పనులకు బుధవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ శంకుస్థాపన చేశారు. మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా చేపట్టిన ఈ పనుల్లో భాగంగా 50వ డివిజన్‌లో రూ.49 లక్షల వ్యయంతో, 53వ డివిజన్‌లో రూ.9 లక్షల వ్యయంతో సీసీ డ్రైనేజీ నిర్మాణం, డ్రైనేజీలపై కప్పు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, సమయానికి పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉప మేయర్ ఫాతిమా జోహారా, స్థానిక కార్పొరేటర్లు రాపర్తి శరత్ కుమార్, పగడాల శ్రీవిద్య, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ విద్యార్థికి ఆల్ ఇండియా 85వ ర్యాంక్



ఖమ్మం,మే 7 (జర్నలిస్ట్ ఫైల్): దేశ వ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ మైన్స్ బి. ఆర్చ్ అండ్ బి. ప్లానింగ్ -2026 ఫలితాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచి తమ ఆధిక్యాన్ని చాటుకున్నారు. రెజొనెన్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో వివిధ కేటగిరీలలో సాధించిన ఆల్ ఇండియా ర్యాంక్స్ పి. జోస్మిత 85 వర్యాంక్, బి. అవినాష్ 230 వ ర్యాంక్, టి. వినయ్ 622 వ ర్యాంక్, డి. కావ్య 936 వ ర్యాంక్, జి. కార్తీక్ 1149 వ ర్యాంక్, డి.సంతోష్ 1689 వ ర్యాంక్, బి. మేఘనాద్ 2253 వ ర్యాంక్, ఆర్. రేవంత్ సాయి 6533, ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా డైరెక్టర్స్ ఆర్. వి. నాగేంద్ర కుమార్, కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం సాధించడానికి పటిష్ఠమైన ప్రణాళిక అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం బోధనానుభవం కలిగిన మెనేజ్ మెంట్ ఈ విజయానికి కారణమని తెలియ జేస్తూ ఇంటర్ తో పాటే ఐఐటీ , నీట్,ఈ ప్సెట్ వంటి అన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు తగు శిక్షణనివ్వడం ద్వారా ఇంతటి అద్భుత ఫలితాలు సాధించామని తెలిపారు. సాధారణ గ్రామీణ ప్రాంత విద్యార్థులతో సైతం అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. స్కూల్ స్థాయిలో ఐఐటీ ఫౌండేషన్ కల్గిన విద్యార్థులతో పాటే, ఇతర విద్యార్థులకు కూడా మంచి పర్సంటైల్ సాధించామని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ మూలంగానే ఇంతటి ఘన విజయం సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ఆర్. వి.నాగేంద్ర కుమార్, కొండా శ్రీధర్ రావు, ప్రిన్సిపాల్స్ సతీష్,భాస్కర్ రెడ్డి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,

### మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ,మాజీ మంత్రులు ఎర్రబెల్లి, వేముల,సత్యవతి,మాజీ ఎంపీ మాలోతు,మాజీ ఎమ్మెల్యేలు దాస్యం,సింగాపురం తదితర ప్రముఖులతో కలిసి శ్రీభద్రకాళీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు



వరంగల్, ఖమ్మం, మే 07 (జర్నలిస్ట్ ఫైల్) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టీ.రామారావు బుధవారం ఉదయం వరంగల్ భద్రమ్మ గుట్టపై కొలువైన శ్రీభద్రకాళీ అమ్మ వారి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి,సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్,సింగాపురం సతీష్ కుమార్ తదితర ప్రముఖులు తమ తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన కేటీఆర్, రవిచంద్ర,రాజయ్య, దయాకర్ రావు తదితర ప్రముఖులకు ధర్మకర్తలు,వేద పండితులు వేళతాళాలు,పూర్వకుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్, రవిచంద్ర,రాజయ్య, దయాకర్ రావు తదితరులను వేద పండితులు శాలువాలు,కండువాలతో సత్కరించి ఆశీర్వచనాలు పలికి,అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.




## రైతు సదస్సులో పాల్గొన్న ఎం పి వద్దిరాజు రవిచంద్ర



వరంగల్, (జర్నలిస్ట్ ఫైల్) : ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా,మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి, పోచంపల్లి, ఎమ్మెల్యే పల్లా,మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ, మాజీ మంత్రులు పొన్నాల, ఎర్రబెల్లి,వేముల,సత్యవతి, మాజీ ఎంపీ మాలోతు,మాజీ ఎమ్మెల్యేలు దాస్యం,పెద్ది, చల్లా,శంకర్ నాయక్ తదితర ప్రముఖులతో కలిసి వరంగల్ రైతు సంగ్రామ సదస్సుకు హాజరయ్యారు. అష్టకష్టాలలో ఉన్న అన్నదాతల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు గాను బీఆర్ఎస్ వరంగల్ నగరంలో బుధవారం "రైతు సంగ్రామ సదస్సు"నిర్వహించింది.మండుటెండను సైతం లెక్కచేయకుండా ఈ సదస్సుకు రైతన్నలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సదస్సుకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు,మాజీ మంత్రి కే.టీ.రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సుకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య,మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య,ఎర్రబెల్లి దయాకర్ రావు,రెడ్యానాయక్, వేముల ప్రశాంత్ రెడ్డి,సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి,శంకర్ నాయక్, సతీష్ కుమార్, నన్నపనేని నరేందర్, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి ఎర్రబెల్లితో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు



వరంగల్, (జర్నలిస్ట్ ఫైల్) : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులు భరత్ కుమార్ గౌడ్-కీర్తనలను ఆశీర్వదించారు.వీరి పెళ్లి హన్మకొండ జిల్లా మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాలులో బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే రమేష్ తదితర ప్రముఖులు అక్షింతలు వేసి నూతన వధూవరులు భరత్ కుమార్ గౌడ్-కీర్తనలకు తమ ఆశీస్సులు అందజేశారు.

# పేదల సంక్షేమం, రైతు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### : రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### - రైతులకు రుణమాఫీ, మద్దతు ధరలతో అండగా ప్రభుత్వం

### - ఇందిరమ్మ ఇండ్లతో ప్రతి అర్హుడికి గృహ కల్పన లక్ష్యం

### ప్రజల వద్దకే పాలన -- ప్రజాదర్బార్ ద్వారా సమస్యల పరిష్కారం

### - సాదా బైనమా, భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం

### - నేలకొండపల్లి మండలంలోని గువ్వల గూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



ఖమ్మం, నేలకొండపల్లి,మే 07(జర్నలిస్ట్ ఫైల్): పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ఏర్పడిన ప్రజాప్రభుత్వం గడచిన రెండు సంవత్సరాల నాలుగు నెలల కాలంలో పేద ప్రజలకు అండగా ఉంటూ, పేదల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రైతు సంక్షేమంలో ఎక్కడ తగ్గకుండా, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన చేయడంలో దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే అధికంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజలు తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా, ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలోనే ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల వద్దకు పంపి ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించామని అన్నారు.దొరల పాలనలో లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తే, తమ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని, గత పాలకులు వరి వేస్తే ఉరి వేసినట్లే అని బెదిరిస్తే, తమ ప్రభుత్వం పూర్తి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు క్వింటాల్‌కు 500 రూపాయలు చెల్లించామని అన్నారు.రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు పంట సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం భారీ ఎత్తున వడ్లు, మొక్కజొన్న పంట పండినప్పటికీ ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఇప్పటికే పెద్ద ఎత్తున ఇండ్లు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇండ్లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మే నెలాఖరికి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలాన్ని క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, వేల సంఖ్యలో దరఖాస్తులు అందాయని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం అధిక దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ధరణి కారణంగా వచ్చిన భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తున్నామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను అర్హత మేరకు త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. రాబోయే 35 రోజులలో సాదా బైనమా దరఖాస్తులు అర్హత మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా దర్బార్ లో వచ్చిన న్యాయబద్ధమైన ప్రతి దరఖాస్తుకు గరిష్టంగా మూడు నెలలలో పరిష్కారం చూపుతామని మంత్రి హామీ ఇచ్చారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజాదర్బార్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.--

లబ్ధిదారుల స్పందన గువ్వలగూడెం గ్రామంకు చెందిన ఒంగోలు ఉష మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన తాను ఎంతో ఆనందంగా ఉన్నానన్నారు. గత 10 సంవత్సరాల్లో ఇంత మంచి కార్యక్రమం జరగలేదని, ప్రభుత్వం చేసిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చిందని తెలిపారు. తమ గ్రామానికి ఇందిరమ్మ పథకం క్రింద 35 ఇళ్లు మంజూరు కావడం సంతోషకరమని, గతంలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులకు ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో సంతోషంగా ఉన్నానని, ఇందిరమ్మ ఇళ్లు పొందిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని పేర్కొన్నారు.నేలకొండపల్లి లబ్ధిదారు గుడిపూడి నాగమణి మాట్లాడుతూ గతంలో ప్రయాణాలకు ఛార్జీలు ఉండేవని, ఇప్పుడు ఉచిత ప్రయాణం, సన్న బియ్యం లభించడం వల్ల సంతోషంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను పేదలందరికీ అందిస్తూ ఇది నిజంగా పేదల ప్రభుత్వం అని నిరూపించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



## జేఈఈ మెయిన్ పేపర్-2లో 'శ్రీచైతన్య' ప్రభంజనం



ఖమ్మం, మే 07 (జర్నలిస్ట్ ఫైల్) : జేఈఈ మెయిన్-2026 పేపర్-2 ఫలితాల్లో ఖమ్మం శ్రీచైతన్య విద్యార్థులు జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఎం.వై. భరత్‌రాజ్ (40), వై. హశిష్ (56), డి. సాయి ప్రణవ్ (71), ఏ. సాయి ఆశ్రిత్ (86), వి. విఘ్నేష్ (98) ర్యాంకులతో మెరిశారు. మొత్తంగా 100 లోపు 5, వెయ్యి లోపు 41 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి రికార్డు సృష్టించారు.మారుతున్న పరీక్షా విధానాలకు అనుగుణంగా అందించిన శిక్షణ వల్లే ఈ విజయం సాధ్యమైందని సంస్థ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను విద్యాసంస్థల ప్రతినిధులు, అధ్యాపకులు అభినందించారు.



## జేఈఈ (బి.ఆర్క్) ఫలితాల్లో న్యూ విజన్ ప్రభంజనం

ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : జేఈఈ మెయిన్ (బి.ఆర్క్)-2026 ఫలితాల్లో ఖమ్మం న్యూ విజన్ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ ఫలితాల్లో కె. ఈశ్వర్ 94వ ర్యాంకు సాధించగా, ఎం. శరణ్ చౌహాన్ కేటగిరీలో 3వ ర్యాంకు కైవసం చేసుకున్నారు. వీరితో పాటు టి. రేవంత్ కుమార్ (180), ఎ. జశ్వంత్ నాయక్ (కేటగిరీ 31), ఆర్. నవదీప్ (32), సాత్విక్ కుమార్ (40) వంటి పలువురు విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించి సత్తా చాటారు. రాష్ట్రంలోనే మరే జిల్లాలో లేని విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కళాశాల చైర్మన్ సి.హెచ్. జె.కె. ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. నాణ్యమైన శిక్షణతోనే ఈ విజయం సాధ్యమైందని, రాబోయే నీట్, అడ్వాన్స్‌డ్ ఫలితాల్లోనూ ఇదే హవా కొనసాగిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## రెజొనెన్స్ విద్యార్థికి ఆల్ ఇండియా 85వ ర్యాంక్



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : దేశ వ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ మెయిన్స్ బి.ఆర్క్ , బి. ప్లానింగ్ -2026 ఫలితాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచి తమ ఆధిక్యాన్ని చాటుకున్నారని డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ , కొండా శ్రీధర్ రావు తెలిపారు. రెజొనెన్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో వివిధ కేటగిరీలలో సాధించిన ఆల్ ఇండియా ర్యాంక్స్ పి. జోస్మిత 85 వర్యాంక్, బి. అవినాష్ 230వ ర్యాంక్, టి. వినయ్ 622 వ ర్యాంక్, డి. కావ్య 936వ ర్యాంక్, జి.కార్తీక్ 1149 వ ర్యాంక్, డి.సంతోష్ 1689వ ర్యాంక్, బి. మేఘనాద్ 2253వ ర్యాంక్, ఆర్.రేవంత్ సాయి 6533, ర్యాంకులు సాధించారని తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించడానికి పటిష్ఠమైన ప్రణాళిక అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం బోధనానుభవం కలిగిన మెనేజ్ మెంట్ ఈ విజయానికి కారణమని తెలిపారు . ఇంటర్ తో పాటే ఐఐటీ , నీట్ , ఎంసెట్ వంటి అన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు తగు శిక్షణనివ్వడం ద్వారా ఇంతటి అద్భుత ఫలితాలు సాధించామని తెలిపారు. సాధారణ గ్రామీణ ప్రాంత విద్యార్థులతో సైతం అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. స్కూల్ స్థాయిలో ఐఐటీ ఫౌండేషన్ కల్గిన విద్యార్థులతో పాటే, ఇతర విద్యార్థులకు కూడా మంచి పర్సంటైల్ సాధించామని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ మూలంగానే ఇంతటి ఘన విజయం సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ సతీష్ , భాస్కర్ రెడ్డి , అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బి, ఆర్క్, ప్లానింగ్ ఫలితాల్లో హార్వెస్ట్ అగ్రస్థాయిర్యాంకులు



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో 'ఆర్కిటెక్చర్' , 'ప్లానింగ్' విద్యానభ్యసించుటకు ఎన్. టి.ఏ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మెయిన్స్ బి-ఆర్క్ , ప్లానింగ్ పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఆలిండియా టాప్ ర్యాంకులు సాధించినట్లు 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవి మారుతి , ప్రిన్సిపాల్ ఆర్. పార్వతీ రెడ్డి తెలిపారు.గత ఏప్రిల్ నెలలో నిర్వహించిన మెయిన్స్ రెండోదఫా బి-ఆర్క్ , ప్లానింగ్ ఫరీక్షా పలితాలు ఎన్.టి.ఏ. వారు ప్రకటించిన ఫలితాల్లో తమ విద్యా చామర్తి. క్రిష్ణ మాధుర్ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 77 ర్యాంకులు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. వివిధ కేటగిరిలలో ఎం. సాయిచరణ్ ఆలిండియా 4వ కేటగిరి ర్యాంకు, ఎ.రుత్విక్ 10వ కేటగిరి ర్యాంకు, పి. జయదేవ్ 39వ క్యాటగిరిలో ర్యాంకు, ఇ. జ్యోత్స్న ఆలిండియా 137 వర్యాంకు, అ. విజయ్ ఆలిండియా 153 క్యాటగిరీ ర్యాంకు, దీ. భువనేష్ ఆలిండియా 173 క్యాటగిరి ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. ప్లానింగ్ విభాగంలో ఇ.సాయి చరణ్ 4వ కేటగిరి ర్యాంకు, పి. పి. జయదేవ్ 394 కేటగిరీ ర్యాంక్ సాధించారని వారు వివరించారు . కరస్పాండెంట్ పి. రవి మారుతి , ప్రిన్సిపాల్ ఆర్. పార్వతిరెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి, భవిష్యత్ లో మంచి విజయాలను సాధించాలని అభిలషించారు.

## జేఈఈ మెయిన్స్ 2026 పేపర్-2 కృష్ణవేణి కాలేజీ ప్రభంజనం



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : జేఈఈ మెయిన్స్ 2026 పేపర్-2, బి. ఆర్కిటెక్చర్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో ఏ. శిశిర్ సాయి-146, ఏ. మోక్షిత సాయి-657, వి.ఎస్.ఎస్ లక్ష్మి-982, వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని కృష్ణవేణి కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వర ,యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. రిజర్వేషన్ కేటగిరి విభాగంలో కె స్టాన్లీ చరణ్-18, టి.సంతోష్ కుమార్-38, ఏ. మోక్షిత సాయి- 42, వి.ఎస్.ఎస్. లక్ష్మి-63, ఎం.సాయి సాత్విక - 849, ఎం. జస్వంత్సయి-1152, బి. యోగ్యశ్రీ-1180,టి. భువనసాయి-1217, ఆర్.మేధిని-1349, డి. శ్రావణి-1724,5.5-2052, -2077,2.2-2279,2 -2451,20. 2-2490,ఎం.శ్రీహిత ఉజ్వల - 2574 ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ఏలూరి వంశీకృష్ణ, ఏవో నిరంజన్ కుమార్, అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నాగండ్ల దీపక్ చౌదరి




ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన దివాకర్ టిఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అర్బన్ డిసిసి ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి. ఈ సందర్భంగా నగరంలో పలు డివిజన్ లలో నెలకొన్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, మీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. వారి వెంట నగర కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, పల్లెబోయిన చంద్రం, సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, ఉపాధ్యక్షులు పాలకుర్తి నాగేశ్వరరావు, కోసూరి ప్రసాద్, అధికార ప్రతినిధి బూర్లే లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ ముజీబ్, కార్యదర్శులు సంపటం నరసింహారావు, గంగిశెట్టి శ్రీనివాసరావు, దేవర వెంకన్న, కోనేటి నారాయణ, గొడవర్తి శ్రీనివాసరావు, కల్వల శ్రీనివాసరావు, గోడవర్తి శ్రీనివాసరావు, చిన్నంశెట్టి విక్రమ్, జోగుపర్తి ఉపేందర్ తదితరులున్నారు.

## ముంపు నివారణకు ముందస్తు చర్యలు



**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్ ) :** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో పరిశుభ్రత, కాలువల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు తెలిపారు. 37వ వార్డులోని రజక చెరువును ఆయన పరిశీలించి, పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను వెంటనే తొలగించేలా సిబ్బందిని ఆదేశించారు. చెరువు పరిసర ప్రాంతాల్లో మళ్లీ చెత్త వేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే జరిమానాలు విధించాలని సూచించారు.

ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అదే వార్డులోని పాటి కాలువ పూడికతీత పనులను పరిశీలించారు. కాలువల్లో పేరుకుపోయిన సిల్ట్ను పూర్తిగా తొలగించి, నీటి ప్రవాహానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలువల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు వేయడం వల్ల వర్షాకాలంలో ముంపు సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి వార్డులో నిత్య శుభ్రత పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అనుపమ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు “నూర్ మసీద్” లిఫ్ట్ ప్రారంభోత్సవం



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్ ) :** మంగళగిరి ఆర్టీసీ డిపో వద్ద పావురాల కాలనీలోని నూర్ మసీద్ లో రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఆర్థిక సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన లిఫ్ట్ ను ఈ నెల 8వ తేదీన ప్రారంభించడం జరుగుతుందని మసీదు కమిటీ ప్రతినిధి షేక్ నాగుల మీరా, రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యఅతిథిగా శాసనమండలి మాజీ చైర్మన్, ముస్లిం మైనార్టీ సలహా సంఘం సభ్యులు ఎంఎం షరీఫ్ హాజరై లిఫ్ట్ ప్రారంభిస్తారన్నారు. మంత్రి నారా లోకేష్ సొంత నిధులు ఐదు లక్షల రూపాయలతో లిఫ్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత ఏడాది నవంబర్ లో మసీదు ప్రారంభోత్సవానికి వచ్చిన లోకేష్ లిఫ్ట్ సౌకర్యం లేకపోవడానికి గమనించి, లిఫ్ట్ ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు, సంఘ సభ్యులు హాజరు కావాలని వారు కోరారు.

## వ్యాధుల నిర్ధారణలో ప్రయోగశాలల పాత్ర కీలకం



- **పద్మశాలిపేట పట్టణ ఆరోగ్య కేంద్రం ల్యాబ్ పరిశీలన**

**తెనాలి , (జర్నలిస్ట్ ఫైల్ ) :** వ్యాధుల నిర్ధారణలో ప్రయోగశాలల పాత్ర అత్యంత కీలకమని వైద్యాధికారి డాక్టర్ దివి కిషోర్ కుమార్ తెలిపారు. గురువారం పద్మశాలిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రయోగశాలను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా కీటక జనిత వ్యాధుల తీవ్రత, క్షేత్రస్థాయిలో సేకరించిన రక్తపూత నమూనాలను వారానికి రెండు సార్లు ప్రయోగశాలకు పంపుతున్నారా లేదా అనే అంశాలను పరిశీలించి, ల్యాబ్ టెక్నీషియన్‌కు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. వ్యాధుల గుర్తింపులో ల్యాబ్ టెక్నీషియన్ల బాధ్యత ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

యూఎల్‌బీ పట్టణ సబ్ యూనిట్ అధికారి అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో ప్రయోగశాల సేవలు మరింత సమర్థవంతంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్‌వైజర్ దీపాల శ్రీనివాసరావు, హెల్త్ విజిటర్ చింతల ప్రసన్నపుష్పలత, ల్యాబ్ టెక్నీషియన్ ఆరె శ్రీవిద్య, డీఈవో మైలా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు వెస్ట్ శానిటేషన్‌లో వెనకబడి ఉండడానికి వీల్లేదు - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

- **శానిటేషన్ పై నెలరోజుల ప్రత్యేక మానిటరింగ్ -- ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరిక**
- **గుంటూరు వెస్ట్ - శానిటేషన్‌లో బెస్ట్ అనేలా పనిచేయాలని సూచన**



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ) :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శానిటేషన్‌లో వెనకబడి ఉండడానికి వీల్లేదని, శానిటేషన్ పై నెల రోజుల ప్రత్యేక మానిటరింగ్ చేయనున్నామని, గుంటూరు వెస్ట్ – శానిటేషన్ లో బెస్ట్” అనేలా పనిచేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి సమీక్షా సమావేశం నిర్వహించారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ప్రజల నుంచి అధికంగా వస్తున్న సమస్యలపై విస్తృతంగా చర్చించిన ఎమ్మెల్యే, ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ మరియు శానిటేషన్ విభాగాల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గుంటూరు కార్పొరేషన్ పనితీరులో చాలా అంశాలు మెరుగ్గా ఉన్నప్పటికీ, ప్రజల నుంచి ప్రధానంగా శానిటేషన్ మరియు టౌన్ ప్లానింగ్‌పై విపరీతమైన ఫిర్యాదులు వస్తున్నాయని, ముఖ్యంగా సీఎంఓ సర్వే రిపోర్టుల్లో కూడా గుంటూరు శానిటేషన్ వెనుకబడి ఉందని రావడం బాధాకరమన్నారు. ఇది తనకే కాదు, మొత్తం వ్యవస్థకే మచ్చ అని పేర్కొన్నారు.

సాధారణ ప్రజల నుంచి చెత్త సేకరణ, డ్రైనేజీ డీసిల్టేషన్, పబ్లిక్ ప్రదేశాల్లో చెత్త కుప్పలపై నిరంతర ఫిర్యాదులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా 23వ డివిజన్‌లో ఐటీసీ క్రాస్ సమీపంలోని ఎస్బీఐ బ్యాంక్ వెనుక ప్రాంతంలో తరచూ చెత్త పేరుకుపోతున్న విషయాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ, అక్కడ పరిస్థితి ఎందుకు మారడం లేదని ప్రశ్నించారు. చెత్తను తొలగించిన కొద్ది గంటల్లోనే మళ్లీ పెద్ద కుప్పలు ఏర్పడుతున్నాయని, దీనిపై బాధ్యతగా వ్యవహరించి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.

స్కూళ్లు, ప్రార్థన స్థలాలు, ప్రజలు అధికంగా తిరిగే ప్రాంతాల వద్ద డంపింగ్ పాయింట్లు ఉండటం అస్సలు సహించబోమని స్పష్టం చేశారు. డ్రైనేజీ డీసిల్టేషన్ కూడా అన్ని డివిజన్లలో ప్రధాన సమస్యగా మారిందని, మూడు నాలుగు రోజులకు ఒకసారి మాత్రమే శుభ్రపరిచే పరిస్థితి మారాలని సూచించారు.

ఈ నేపథ్యంలో ఈరోజు నుంచి నెలరోజులపాటు ప్రత్యేక మానిటరింగ్ చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. జూన్ 7వ తేదీ నాటికి ప్రతి డివిజన్ పనితీరుపై పూర్తి నివేదిక సిద్ధం చేస్తామని తెలిపారు. ప్రతి డివిజన్‌లో గార్బేజ్ కలెక్షన్, డ్రైనేజీ శుభ్రత, సిబ్బంది పనితీరు, మేస్త్రీలు–వర్కర్ల సమన్వయం వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరు తమ డివిజన్‌ను బెస్ట్ శానిటేషన్ డివిజన్‌గా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకోవాలి” అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. కష్టపడి పనిచేసే సిబ్బందిని అభినందిస్తూనే, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారు మారాల్సిన అవసరం ఉందన్నారు.

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని, ప్రతి అంశం రాష్ట్ర స్థాయిలో మానిటరింగ్ అవుతోందని చెప్పారు. కాబట్టి సమస్యలను దాచిపెట్టకుండా, పరిష్కార మార్గాలు సూచిస్తూ బాధ్యతగా పని చేయాలని అధికారులకు సూచించారు.

అలాగే రాబోయే మూడు నెలల్లో గుంటూరు కార్పొరేషన్ శానిటేషన్ వ్యవస్థను మెరుగుపరిచి, వెనుకబడిన విభాగం అనే ముద్రను పూర్తిగా తొలగించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు.

గుంటూరు వెస్ట్ శానిటేషన్‌లో బెస్ట్ అవ్వాలి అన్నదే నా లక్ష్యం. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా తీసుకుని పని చేయాలి. రాబోయే రోజుల్లో మీ అందరికీ కూడా రిపోర్ట్ కార్డులు ఇస్తాం. అందులో ప్రతి ఒక్కరూ ఫస్ట్ రావాలి” అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

# అసంపూర్తి అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి

- **స్పందించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి**
- **అధికారులకు కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశాలు**



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ) :** గుంటూరు నగరంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని, స్పందించని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకునేందుకు వార్డు వారీగా నివేదికలు సిద్ధం చేయాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. గురువారం పెద్దపలకలూరు రోడ్, ఉద్యోగ్‌నగర్, ఎస్‌వీఎన్ కాలనీ, తారకరామనగర్, నేతాజీ నగర్ తదితర ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించి పెండింగ్ పనుల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో వివిధ వార్డుల్లో ప్రారంభించిన అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పనులు చేపట్టని కాంట్రాక్టర్లకు వెంటనే నోటీసులు జారీ చేయాలని, స్పందించని పక్షంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్ఈని ఆదేశించారు.

ఉద్యోగ్‌నగర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని ఈఈకి సూచించారు. ఎస్‌వీఎన్ కాలనీ మెయిన్ రోడ్డులో టెండర్ పొందిన కాంట్రాక్టర్ ఇప్పటికీ పనులు ప్రారంభించకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ, రెండు రోజుల్లో పనులు ప్రారంభించాలని హెచ్చరించారు.

పెద్దపలకలూరు రోడ్డులో ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని, తారకరామనగర్ రోడ్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రోడ్డు విస్తరణ ప్రభావిత భవన యజమానులకు నోటీసులు అందించాలని పట్టణ ప్రణాళిక అధికారులకు సూచించారు. క్లియర్‌గా ఉన్న ప్రాంతాల్లో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

నేతాజీ నగర్ చెరువును పరిశీలించిన కమిషనర్, చెరువు చుట్టూ వ్యర్థాలు డంప్ చేయడం వల్ల చెరువు పూడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య సిబ్బంది అక్కడ పహారా నిర్వహించి చెత్త తరలించే వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. అలాగే పెద్దపలకలూరు చెరువు అభివృద్ధికి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈఈకి సూచించారు. పర్యటనలో ఎస్ఈ వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ బి. శ్రీనివాసరావు, ఈఈ (ఇన్‌చార్జి) కళ్యాణరావు, డీఈఈ రమేష్‌బాబు, ఎస్ఎస్ సోమశేఖర్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య శాఖల అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే యువత భవితకు బంగారు రెక్కలు

- **నాడు ఉద్యోగం అంటే పక్క రాష్ట్రాలకు పయనం.. నేడు సొంత రాష్ట్రంలోనే ఉపాధి మార్గాలు**

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ) :** ఒకప్పుడు ఉద్యోగం అంటే యువత పక్క రాష్ట్రాలు వైపు చూసేవారు. నేడు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రంలోనే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి అని మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోంది. అందులో భాగంగానే నూతన పెట్టుబడులు పాలసీలు తీసుకొచ్చి సుమారు రూ. 23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఆకర్షించాం. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలైనా గూగుల్, ఆర్సెలార్ మిత్తల్, రీన్యూ ఎనర్జీ, టాటా, రిలయన్స్, టీసీఎస్ వంటి బహుళ కంపెనీలకు శంకుస్థాపనలు జరిగాయి. మరికొన్ని కంపెనీలు తమ కార్యకలాపాలు ప్రారంభించాయి. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతీ ఏడాది జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంది. నేడు నారా లోకేష్ కృషితో ఉగాది రోజున 10,060 ఖాళీలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి యువ గళంలో ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టు కుంది. గత వైసీపీ ప్రభుత్వం కానిస్టేబుల్, డీఎస్సీ అభ్యర్థులతో ఎంతలా ఆటలాడు కుందని విషయం అందరికీ తెలిసిందే. అందుకే యువత గుద్దిన ఓట్ల దెబ్బకు ఫ్యాన్ రెక్కలు విరిగిపడ్డాయి. నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 6,100 పోలీసు కానిస్టేబుల్స్, 16వేలపైగా టీచర్స్ పోస్టులు, గ్రూప్ 2 నోటిఫికేషన్ పూర్తి చేసి యువత భవితకు బంగారు రెక్కలు తొడిగాం. అలానే నైపుణ్య పోర్టల్ ద్వారా వేల మంది యువతకు ఉద్యోగాలకు కావాల్సిన శిక్షణ ఇప్పించి వారికి మన రాష్ట్రంలోనే ఉపాధి మార్గం చూపిస్తున్నాం. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో నియోజక వర్గానికి ఓ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే కుట్టు మిషన్లు ద్వారా శిక్షణ ఇచ్చాం. రాయితీలపై మహిళలకు డ్రోన్స్ ఇస్తున్నాం. నాడు వైసీపీ హయంలో యువత ఉపాధి కరువై పక్క రాష్ట్రాలకు పయనమైతే.. నేడు కూటమి ప్రభుత్వంలో సొంత రాష్ట్రంలోనే ఉపాధి కల్పించి నిరుద్యోగులకు అండగా నిలబడుతున్నాం.

# నిడమర్రులో సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 13వ తేదీన మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలో పర్యటించనున్న దృష్ట్యా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సి.ఆర్.డి.ఏ అదనపు కమిషనర్ ఎ.భార్గవ తేజ ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. ఏర్పాట్లలో ఎటువంటి లోటు పాటు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కే శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ఉచిత విజ్ఞాన శిబిరం



- **మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు మంగళగిరి మోడల్ లైబ్రరీలో ఉచిత విజ్ఞాన శిబిరం**

**మంగళగిరి, (జర్నలిస్ట్ ఫైల్ ) :** మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు మంగళగిరి మోడల్ లైబ్రరీలో నిర్వహిస్తున్న ఉచిత విజ్ఞాన శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ రోజు మంగళగిరి పౌర గ్రంథాలయంలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించిన సమ్మర్ క్లాసులు ఎంతో సమర్థవంతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో 140 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గురువులు బోధించిన పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా విని, చురుకుగా పాల్గొంటూ విషయాలను సులభంగా అవగాహన చేసుకున్నారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థుల్లో కొత్త విషయాలపై ఆసక్తి పెరగడంతో పాటు, వారి జ్ఞానం మరింతగా విస్తరించడానికి తోడ్పడుతోంది. మొత్తం కార్యక్రమం క్రమబద్ధంగా, శ్రద్ధగా నిర్వహించబడింది. విద్యార్థుల అభివృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.


# మంగళగిరి ఎర్రబాలెంలో అకాల గాలివాన బీభత్సం



- **గాలి దాటికి రేకులు ఎగిరి వీధిలో పడ్డాయి**
- **మనుషులు లేక పోవటం తో తప్పిన ప్రమాదం**

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్ ) :** మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో అకాల గాలివాన బీభత్సం సృష్టించింది. హఠాత్తుగా వీచిన భారీ ఈదురు గాలుల ధాటికి గ్రామానికి చెందిన రుద్రు శ్రీనివాసరావు నివాసం తీవ్రంగా దెబ్బతిన్నది. గాలుల వేగానికి ఇంటి పైకప్పు రేకులు ఒక్కసారిగా పెకలించుకుపోయి దూరంగా పడ్డాయి. ప్రస్తుతం ఇంటి పైభాగం మొత్తం ఖాళీ అయిపోయి కేవలం ఇనుప దూలాలు మాత్రమే మిగిలాయి. ప్రమాద సమయంలో కుటుంబ సభ్యులకు ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నివాసానికి ఆధారమైన పైకప్పు లేకపోవడంతో నీడ ను కోల్పోయారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో నష్టాన్ని పరిశీలించి బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 25 లక్షల వ్యయంతో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నిత్య అన్నదాన వంట శాల నిర్మాణం



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నందు మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారి ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయలు వ్యయంతో హైదరాబాద్ వాస్తవ్యులు పోకరాజు మరియు వారి కుటుంబ సభ్యులు నిత్యాన్నదాన సత్రం నందు వంట శాల నిర్మించేందుకు ముందుకొచ్చి నిర్మాణం చేపడుతున్నట్లు మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు గతంలో వీరు నిత్యాన్నదాన సత్రంలో గ్రానైట్ బండ పరుపును కూడా నిర్మించినట్లు ఆయన తెలిపారు.

# మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత : ఎస్పీ వకుల్ జిందల్

- **ఈవ్‌టీజింగ్, బైక్ రేసింగ్‌పై జిల్లా పోలీసుల ప్రత్యేక డ్రైవ్**
- **ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ) :** మహిళలు, ఆడపిల్లల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా ఈవ్‌టీజింగ్, బైక్ రేసింగ్, రాష్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వారిని గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించారు. బైక్ రేసింగ్, స్నేక్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేస్తున్న యువకులను అదుపులోకి తీసుకుని హెచ్చరికలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు.

డీఎస్పీ స్థాయి నుంచి హోంగార్డు స్థాయి వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది స్కూళ్లు, కాలేజీలు, ప్రధాన రహదారులు, షాపింగ్ మాల్స్, మార్కెట్లు, సినిమా థియేటర్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, అపార్ట్‌మెంట్లు తదితర జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. మహిళలను వెంబడించడం, అసభ్య వ్యాఖ్యలు చేయడం, సోషల్ మీడియా ద్వారా వేధించడం, గోప్యతకు భంగం కలిగించడం వంటి ఈవ్‌టీజింగ్ చర్యలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. కొంతమంది ఆకతాయిలను అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు వారి తల్లిదండ్రులను పిలిపించి హెచ్చరించారు. ఈవ్‌టీజింగ్ చిన్న తప్పు కాదని, అది మహిళల గౌరవం, భద్రత, స్వేచ్ఛకు భంగం కలిగించే నేరమని పోలీసులు తెలిపారు. మహిళలను వేధించడం, అసభ్య ప్రవర్తన చేయడం, సోషల్ మీడియా ద్వారా అభ్యంతరకర సందేశాలు పంపడం వంటి చర్యలు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), ఐటీ చట్టం, మోటార్ వెహికల్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హమైన నేరాలని స్పష్టం చేశారు. అదేవిధంగా రద్దీ ప్రాంతాల్లో పెద్ద శబ్దాలతో వాహనాలు నడపడం, బైక్ రేసింగ్, స్నేక్ డ్రైవింగ్‌కు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. బైక్ రేసింగ్‌కు పాల్పడే వారి డ్రైవింగ్ లైసెన్సులను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు అనుమానాస్పద కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, యువత చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల భద్రతకు భంగం కలిగించే చర్యలపై “జీరో టాలరెన్స్” విధానం అమలు చేస్తామని తెలిపారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## అల్లూరి త్యాగస్ఫూర్తి చిరస్మరణీయం: పీవీఎన్ మాధవ్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : బ్రిటిష్ పాలకులను గడగడలాడించి గిరిజనుల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం సాగించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగస్ఫూర్తి చిరస్మరణీయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, తెల్లదొరల దమనకాండకు ఎదురు నిలిచి గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం అల్లూరి చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. స్వేచ్ఛా కాంక్ష, దేశభక్తి, నిబద్ధతకు అల్లూరి సీతారామరాజు ప్రతీకగా నిలిచారని కొనియాడారు. యువత అల్లూరి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ సేవలో ముందుండాలని పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు.

## సెఫాలజిస్ట్ తాడువాయి రామకృష్ణ అంచనా అక్షరాలా నిజమైంది

- బెంగాల్‌లో బీజేపీ 206 సీట్లు - మమతకు సొంత నియోజకవర్గంలో ఓటమి - అయిదు నెలల ముందే ప్రిడిక్ట్ చేసిన సెఫాలజిస్ట్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించగా, తెలుగు సెఫాలజిస్ట్ తాడువాయి రామకృష్ణ ఐదు నెలల ముందే చేసిన అంచనా ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

294 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ 206 సీట్లు గెలుచుకోగా, టీఎంసీ కేవలం 81 స్థానాలకు పరిమితమైంది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గమైన భవానీపూర్‌లో బీజేపీ నేత సువేందు అధికారి చేతిలో 15,105 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఈ ఫలితాలకు సరిగ్గా అయిదు నెలల ముందే – 2025 డిసెంబర్ 1న – తెలుగు సెఫాలజిస్ట్ తాడువాయి రామకృష్ణ ఇదే అంచనా వేయడం ఇప్పుడు విస్తృత చర్చకు దారి తీస్తోంది.


99టీవీ ఛానల్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూలో రామకృష్ణ , ఎన్‌డీఏ సునామీ రాబోతోంది – 2025 డిసెంబర్ 1న 99 టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తాడువాయి రామకృష్ణ "ఎన్‌డీఏ సునామీ రాబోతోంది. బీజేపీకి 200కు పైగా సీట్లు వస్తాయి. మమతకు సొంత నియోజకవర్గంలో కూడా ప్రమాదం ఉంది" అని స్పష్టంగా పేర్కొన్నారు. అప్పట్లో పలు సర్వేలు టీఎంసీకి అనుకూలంగా రావడంతో ఆయన అంచనాలను పెద్దగా పట్టించుకోలేదు.

హిందూ ఓట్ల ఏకీకరణ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్), టీఎంసీ వ్యతిరేకత కలిసి బీజేపీకి భారీ ఆధిక్యం తీసుకొస్తాయని రామకృష్ణ అప్పుడే విశ్లేషించారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్‌ఐఆర్ ప్రక్రియపై టీఎంసీ అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, అదే అంశం ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుందని ఆయన ముందుగానే పేర్కొన్నారు.

మే 4న వెలువడిన ఎన్నికల ఫలితాలతో రామకృష్ణ అంచనాలు దాదాపు పూర్తిగా నిజమయ్యాయి. ఆయన డిసెంబర్ ఇంటర్వ్యూ వీడియో క్లిప్‌లు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

99 TV, AP7AM వంటి ఛానళ్లలో తరచుగా విశ్లేషణలు అందించే రామకృష్ణ, బూత్ స్థాయి డేటా ఆధారంగా అంచనాలు వేయడంలో ప్రత్యేక గుర్తింపు పొందారు.

## భార్య పుట్టింట్లో చోరీ చేసిన భర్త అరెస్ట్



- రూ.9 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాల స్వాధీనం
- ప్రత్యేక నిఘాతో కేసు ఛేదించిన చేబ్రోలు పోలీసులు

**చేబ్రోలు (జర్నలిస్ట్ ఫైల్ )** : కుటుంబ కలహాల కారణంగా భార్య పుట్టింట్లో ఉంటుండగా, అదే ఇంట్లో చోరీకి పాల్పడిన భర్తను చేబ్రోలు పోలీసులు అరెస్ట్ చేసి రూ. 9 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల వివరాల ప్రకారం, చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేజెండ్ల గ్రామానికి చెందిన సాతర్ల తిరుపతమ్మ తన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి మెయిన్ డోర్ తెరిచి, ఇనుప బీరువా తాళాలు పగులగొట్టి సుమారు రూ. 9 లక్షల విలువైన 72 గ్రాముల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు దొంగిలించారని ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

దర్యాప్తులో భాగంగా అందిన సమాచారం మేరకు తెనాలి డీఎస్పీ జనార్ధన్‌రావు పర్యవేక్షణలో, పొన్నూరు రూరల్ సీఐ కృష్ణయ్య, చేబ్రోలు ఎస్సై వీరనారాయణ సిబ్బందితో కలిసి కొత్తరెడ్డిపాలెం సెంటర్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతడు ఫిర్యాదుదారురాలి భర్త సాతర్ల గోపి అని తేలింది.

విచారణలో కుటుంబ విభేదాల కారణంగా భార్యాభర్తలు విడిగా ఉంటున్నారని, భార్య తన తల్లి ఇంటి వద్ద వేజెండ్లలో నివసిస్తోందని వెల్లడైంది. మద్యం, పేకాట వంటి చెడు వ్యసనాలకు బానిసైన నిందితుడు డబ్బుల అవసరం ఏర్పడటంతో అత్తగారింట్లో చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు.

నిందితుడి వద్ద నుంచి సుమారు 3.5 సవర్ల బంగారు హారం, 24 సవర్ల బంగారు నెక్లెస్, రెండు సవర్లలోపు బంగారు చైన్, ఒక జత వెండి కాళ్ల పట్టీలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన ఆభరణాలు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్న వివరాలకు సరిపోలినట్లు పోలీసులు తెలిపారు.

నిందితుడిని గురువారం మధ్యాహ్నం అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసును వేగంగా ఛేదించి దొంగిలించిన ఆభరణాలను స్వాధీనం చేసుకున్న పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

# నిడదవోలును ఆధ్యాత్మిక నగరిగా తీర్చిదిద్దుతాం:మంత్రి కందుల దుర్గేష్ ధీమా

- మంత్రి కందుల దుర్గేష్ కృషితో నిడదవోలు శ్రీ గోలింగేశ్వర స్వామి ఆలయానికి రూ. 50 లక్షల నిధులు మంజూరు
- మంత్రి దుర్గేష్ చొరవతో ఆలయాల అభివృద్ధికి నిధులు వెల్లువెత్తడంపై నియోజకవర్గ ప్రజానికం హర్షం



**నిడదవోలు(జర్నలిస్ట్ ఫైల్)** : నిడదవోలు పట్టణంలోని అత్యంత పురాతనమైన, ప్రసిద్ధి చెందిన లిశ్రీ గోలింగేశ్వర స్వామి దేవాలయానికి వైభవం సంతరించుకోనుంది. రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో ఈ ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం కూటమి ప్రభుత్వం రూ. 50 లక్షల నిధులను మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు నిడదవోలు నియోజకవర్గాన్ని ఆధ్యాత్మిక నగరిగా తీర్చిదిద్దే లక్ష్యంతో మంత్రి కందుల దుర్గేష్.. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో పలుమార్లు చర్చలు జరిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన దేవాదాయ శాఖ ఆలయ పునర్నిర్మాణం మరియు అభివృద్ధి పనులకు భారీగా నిధులను కేటాయించింది. గురువారం వెలగపూడి సచివాలయంలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరుగుతున్న క్రమంలో ఈ నిధుల మంజూరుపై మంత్రి దుర్గేష్ సంతోషం వ్యక్తం చేశారు. నిడదవోలు అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి లకు మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ "నిడదవోలు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే మా లక్ష్యం. గోలింగేశ్వర స్వామి ఆలయ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తాం. రాష్ట్రంలో ధర్మ పరిరక్షణకు, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలి" అని కోరారు. మంత్రి దుర్గేష్ కృషితో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆలయ అభివృద్ధి పనులకు మోక్షం లభించడంతో నిడదవోలు భక్తజన సందోహం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది.

## ఎన్‌ఆర్‌ఐ ఇంజినీరింగ్ కాలేజీలో ప్రతిష్టాత్మక ఎంఓయూ ఒప్పందం

- విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ఇండస్ట్రీ ట్రైనింగ్‌కు మార్గం




**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ )** : ఎన్‌ఆర్‌ఐ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణ, మెరుగైన ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా ప్రముఖ సంస్థతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పద్మిని ప్రదీప్, ప్రోగ్రామ్ హెడ్ – యూనివర్సిటీ రిలేషన్స్, వినోద్ ఎరపల్లి – హెడ్, యూనివర్సిటీ రిలేషన్స్ విద్యార్థులతో సమావేశమై పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు టెక్నికల్ నాలెడ్జ్‌తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్, ఇన్నోవేటివ్ ఆలోచనలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ ఎంఓయూ ద్వారా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ఇండస్ట్రీ ట్రైనింగ్, వర్క్‌షాప్స్, సెమినార్లు, ప్లేస్‌మెంట్ అవకాశాలు మరింత విస్తరించనున్నాయని తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ డి. సంజయ్ మాట్లాడుతూ, పరిశ్రమలతో విద్యాసంస్థల అనుసంధానం ద్వారా విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు నిర్మాణానికి ఈ ఒప్పందం దోహదపడుతుందని పేర్కొన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సీతారామయ్య విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. తిలక్ బాబు మాట్లాడుతూ, పరిశ్రమల భాగస్వామ్యంతో విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు మెరుగైన కెరీర్ అవకాశాలు అందించడం కళాశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అప్ గ్రేడ్ ఉన్నత పాఠశాలలకు వాచ్‌మెన్ నియామకం చేయాలి

- విద్యాశాఖ మంత్రి, అధికారులకు ఆప్టా విజ్ఞప్తి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : రాష్ట్రంలో ఇటీవల అప్గ్రేడ్ చేసిన ఉన్నత పాఠశాలలకు వాచ్‌మెన్‌లను నియమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్‌రావు, రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎం.జి. మెహది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో పాటు విద్యాశాఖ అధికారులకు లేఖ రాశారు.

గత విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థుల నమోదు ఆధారంగా పలు పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్గ్రేడ్ చేశారని, ఆయా పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యను బట్టి బోధన సిబ్బందిని కేటాయించినప్పటికీ వాచ్‌మెన్ పోస్టులు మంజూరు చేయలేదని వారు పేర్కొన్నారు. వాచ్‌మెన్‌లు లేకపోవడంతో పాఠశాలల్లో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు, దొంగతనాలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల ఆస్తుల రక్షణతో పాటు విద్యార్థులకు భద్రత కల్పించాలంటే ప్రతి అప్గ్రేడ్ ఉన్నత పాఠశాలకు వాచ్‌మెన్‌ను నియమించడం అత్యవసరమని తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని అవసరమైన పోస్టులను మంజూరు చేయాలని ఆప్టా నాయకులు విజ్ఞప్తి చేశారు.

# పల్నాడు జిల్లా ప్రజారోగ్య రక్షక కవచం 'స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని'

- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కలెక్టర్ కృతిక శుక్లా ప్రెజెంటేషన్!




**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ )**: 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో బెస్ట్ ప్రాక్టీసెస్ విభాగంలో మూడవ ఉత్తమ విధానంగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా 'స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని' ప్రాజెక్టుపై చేసిన ప్రెజెంటేషన్ అందరి మన్ననలు పొందింది. పల్లెల్లో ప్రజల భాగస్వామ్యంతో ఆరోగ్యంపై పూర్తి స్థాయి శ్రద్ధ ఉంచి మెరుగైన వైద్య సేవలను ప్రజల గడప వద్దకే చేర్చే ఈ అద్భుతమైన విధానాన్ని ఆమె కళ్ళకు కట్టినట్లు వివరించారు.

గతంలో పల్నాడు జిల్లాలో చిన్నపిల్లల్లో పౌష్టికాహార లోపం, గర్భిణుల్లో తీవ్రమైన రక్తహీనత, అధిక రక్తపోటు,మధుమేహం లాంటి వ్యాధులు ఎక్కువగా ఉండేవి. అలాగే బాల్య వివాహాలు, చిన్న వయసులోనే గర్భం దాల్చడం వంటి సమస్యలకు తోడు, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సరైన సమన్వయం లేకపోవడం ప్రధాన లోపంగా ఉండేది. ఈ సమస్యలన్నింటినీ ఒకే తాటి పైకి తెచ్చి పరిష్కరించాలనే ఉద్దేశంతోనే ఈ 'స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని' కార్యక్రమానికి ప్రాణం పోశామని కలెక్టర్ సభకు తెలిపారు. ఇందులో భాగంగా వైద్యం, మహిళా శిశు సంక్షేమం, పంచాయతీ రాజ్, విద్యా శాఖ, నీటి సరఫరా ఇలా మొత్తం ఎనిమిది శాఖలను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు.

ఈ పథకంలో భాగంగా ప్రతి నెలా మొదటి గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గ్రామ సభలు నిర్వహిస్తారు. కేవలం సమావేశాలు పెట్టుకోవడమే కాకుండా, అక్కడికక్కడే ప్రజలకు బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలు చేయడం, మందులు పంపిణీ చేయడం, అలాగే గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం గురించి కౌన్సెలింగ్ ఇవ్వడం చేస్తున్నారు. ఈ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను పదిహేను రోజుల తర్వాత మళ్ళీ కచ్చితంగా రివ్యూ చేసి సమస్యలు పరిష్కరిస్తారు. ఈ నిరంతర ప్రక్రియ పట్ల ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని, ఫిబ్రవరి నెలలో 75 వేల మంది సభల్లో పాల్గొనగా, ఏప్రిల్ నాటికి ఆ సంఖ్య ఏకంగా 97 వేలు దాటిందని కలెక్టర్ కృత్తికా శుక్లా పంచుకున్నారు. అధికారులు ప్రజల వద్దకే వెళ్ళి జవాబుదారీతనంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యం పెరిగిందని ఆమె స్పష్టం చేశారు. ఈ అద్భుతమైన విధానం వల్ల జిల్లాలో నెలకొన్న ఆరోగ్య ముఖచిత్రం పూర్తిగా మారిపోయిందని ఆమె గణాంకాలతో సహా వివరించారు. ముఖ్యంగా పిల్లల్లో ఎదుగుదల లోపం (స్టంటింగ్) 18 శాతం నుంచి 8 శాతానికి, బరువు తక్కువ సమస్య 7 శాతం నుంచి 4 శాతానికి అమాంతం పడిపోయింది. గర్భిణుల్లో హై-రిస్క్ కేసులు 24 శాతం నుంచి 19 శాతానికి తగ్గాయి. రికార్డు స్థాయిలో లక్షా 58 వేల మందికి బీపీ, లక్షా 31 వేల మందికి పైగా షుగర్ వ్యాధిగ్రస్తులను గ్రామాల్లోనే గుర్తించి వారికి ముందస్తు వైద్యం అందించారు. అంతేకాకుండా ఆడపిల్లలకు రక్షణగా 82 శాతం మందికి హెచ్.పి.వి (ఎ-ా౦) వ్యాక్సినేషన్ ఇచ్చారు. దీని ఫలితంగా జనవరి 2026 నుంచి జిల్లాలో ఒక్క బాలింత మరణం ( కూడా నమోదు కాలేదని ఆమె సగర్వంగా చెప్పారు. ఆరోగ్యంతో పాటు సామాజిక మార్పు మీద కూడా దృష్టి పెట్టి, ఈ సభల ద్వారా 2005 మంది బడి మానేసిన పిల్లలను గుర్తించి మళ్ళీ బడిలో చేర్పించామని, టీనేజ్ ప్రెగ్నెన్సీలు కూడా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ఈ ఆరోగ్య దర్శిని సామాన్యుల పాలిట ఎలా సంజీవనిలా మారిందో చెప్పడానికి కలెక్టర్ కొన్ని వాస్తవ ఉదాహరణలను పంచుకున్నారు. వినుకొండలో జరిగిన గ్రామసభలో సోనా బాయి అనే మహిళ కాలేయ సమస్యను అధికారులు ముందుగానే గుర్తించి, వెంటనే గుంటూరు ప్రభుత్వాసుపత్రికి పంపించి అత్యవసర సర్జరీ ద్వారా ఆమె ప్రాణాలు నిలబెట్టారు. అలాగే ఎడ్లపాడులో కేవలం 5.5 గ్రాముల తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న ధనలక్ష్మి అనే గర్భిణికి ప్రత్యేక కౌన్సెలింగ్, ఐరన్ ఇంజెక్షన్లు ఇచ్చి ఆమె రక్తం శాతాన్ని 10 గ్రాములకు పెంచి ఆరోగ్యవంతంగా మార్చారు. తీవ్రమైన ఎదుగుదల లోపంతో ఉన్న ఏడు నెలల రుత్విక్‌సింహ తేజ అనే చిన్నారికి ప్రత్యేకంగా బౌల్-బేస్డ్ ఫీడింగ్ (దీశీష్రీ ఝిం౦వస టవవవ౦ఱఅస్త్ర) అలవాటు చేసి సాధారణ స్థితికి తీసుకొచ్చారు. కేవలం జబ్బు చేశాక ఆసుపత్రికి పరిగెత్తడం కాకుండా, ముందస్తు జాగ్రత్తలు, ప్రజల భాగస్వామ్యంతోనే 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్'ను నిర్మించాలన్న స్వర్ణాంధ్ర విజన్‌కు పల్నాడు జిల్లా 'స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని' ఒక ఆదర్శ నమూనాగా నిలుస్తోందని చెప్పారు.

# పీఆర్‌సీ ఛైర్మన్‌ను వెంటనే నియమించాలి

- ఐఆర్‌పై సానుకూల నిర్ణయం తీసుకోండి
- సరెండర్ లీవ్‌ల బకాయిలను క్రమపద్ధతిలో చెల్లించండి
- 21 వేలకోట్ల బకాయిల చెల్లింపు పై హర్షం
- ప్రభుత్వానికి నిర్మాణాత్మక సహకారం అందిస్తున్నాం
- ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్



**విశాఖ(జర్నలిస్ట్ ఫైల్)** : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతన సవరణ (పీఆర్‌సీ) ప్రక్రియలో ప్రభుత్వం మరింత ఆలస్యం చేయకుండా వెంటనే పీఆర్‌సీ ఛైర్మన్‌ను నియమించాలని ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల న్యాయమైన హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ అన్నారు.

గురువారం ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ సంఘ నేతలతో కలిసి విశాఖపట్నంలోని ఎన్‌జీవో హోమ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు కొత్త పీఆర్‌సీపై ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్నారని తెలిపారు. అయితే ఇప్పటివరకు పీఆర్‌సీ ఛైర్మన్ నియామకం జరగకపోవడం వల్ల ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన, అనిశ్చితి నెలకొందన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలు, జీవన వ్యయం, కుటుంబ భారం నేపథ్యంలో ఉద్యోగులపై ఆర్థికంగా ఒత్తిడిపడుతోందన్నారు.

వేతన సవరణ ప్రక్రియ ఆలస్యం కావడం వల్ల ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు నిలిచిపోయాయని, దీని ప్రభావం వారి కుటుంబాలపై తీవ్రంగా పడుతోందన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు, దిగువ స్థాయి ఉద్యోగులు ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ సేవల నాణ్యతను మెరుగుపరచడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, వారి సంక్షేమాన్ని ప్రభుత్వం ప్రాధాన్యంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు ఎల్లప్పుడూ నిర్మాణాత్మక సహకారం అందిస్తున్నాయని విద్యాసాగర్ స్పష్టం చేశారు. ఉద్యోగుల సంబంధించిన బకాయిల విషయంలో ప్రభుత్వం ఎంత వరకు 21 వేల కోట్ల రూపాయలు చెల్లించిందని ఉద్యోగులకు సంబంధించిన జిపిఎఫ్ ఏపీజిఎల్ఐ తదితరు బకాయిలతో పాటు పదవి విరమణ చేసిన వారి బకాయిలు కూడా తీర్చిందని దానికి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్న అన్ని తెలిపారు. ప్రమోషన్ల విషయంలో కూడా ముఖ్యమంత్రి చొరవ తీసుకుని జు ఱూజ ల ద్వారా నిరంతర పర్యవేక్షణ ద్వారా ఉద్యోగుల ప్రమోషన్ లో వేగవంతం చేశారని తెలిపారు. ఈ విషయంలో చీఫ్ సెక్రటరీ గారికి మరియు జిఏడి సెక్రటరీ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు, గురుకుల పాఠశాలలో ఉద్యోగులకు పదవి విరమణ 60పెంపు విషయంలో, అదే 2004 ముందు నోటిఫై అయిన ఉద్యోగులను 57 మేము ప్రకారం ఓ పి ఎస్ లోకి తీసుకురా వచ్చే అంశంలో ప్రభుత్వం సానుకూల వైఖరితో ఉందని త్వరలోనే ఉత్తర్వులు ఇస్తున్న ఆశ భవాని వ్యక్తం చేశారు.

యాక్ట్ 30 ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరామని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళమని తెలిపారు. పెన్షనర్లకు ఎడిషనల్ అకౌంట్ పెన్షన్ ని మరియు గ్రామ సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కూడా ప్రభుత్వం అదే సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన కోరారు.

**సెలవు రోజుల్లోనూ ఉద్యోగులపై పనిభారమా?** : ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉద్యోగులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని.. అయితే సెలవు రోజుల్లోనూ ఉద్యోగులను ఇబ్బందిపెట్టడం భావ్యం కాదని.. ఆ రోజుల్లో విశ్రాంతికి అవకాశం ఇవ్వాల్సిన అవసరముందని విద్యాసాగర్ అన్నారు. సెలవు రోజుల్లో విశ్రాంతి లభిస్తే మిగిలిన రోజుల్లో రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఐవీఆర్ఎస్ కాల్స్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం సమంజసం కాదని.. ఎవరో ఏదో చెప్పారనే దాన్ని మాత్రమే ఆధారంగా తీసుకొని చర్యలకు పాల్పడటం భావ్యం కాదన్నారు. ఈ సమాచారాన్ని ఒక మోడల్‌గా మాత్రమే తీసుకోవాలని.. సంబంధం లేని ఉద్యోగులపై సైతం చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యోగుల ఆరోగ్య కార్డుల సమస్య అపరిష్కృతంగానే ఉందని.. హెల్త్ కార్డు ద్వారా ఉద్యోగులకు పూర్తిస్థాయిలో ప్రయోజనం జరగడం లేదన్నారు. ఈ విషయంలో ఎలాంటి మెరుగుదల లేకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు ఇబ్బందిపడుతున్నాయన్నారు. హెల్త్ కార్డులపై ఏర్పాటు చేసిన కమిటీ ఇప్పటికే ఒకసారి సమావేశమైందని.. మరోసారి సమావేశానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలన్నారు.

ఏపీ ఎన్‌జీజీవో ప్రధాన కార్యదర్శి డీవీ రమణ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ముందడుగు వేసిందని.. ఇదేవిధంగా రెగ్యులర్ ఉద్యోగుల విషయంలోనూ నిర్ణయం తీసుకోవాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై ప్రభుత్వం దృష్టిసారించిందని పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపీ జేఏసీ, ఏపీ ఎన్‌జీజీవో కృషిచేస్తోందని.. ప్రభుత్వంతో చర్చలు జరుపుతోందని డీవీ రమణ తెలిపారు. సమావేశంలో ఏపీ ఎన్‌జీజీవో విశాఖపట్నం అధ్యక్షుడు కె.ఈశ్వరరావు, కార్యదర్శి ఎం.రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు దొర, సుబ్రహ్మణ్యం, పి.అప్పలరాజు, వై.నారాయణరావు, జి.చంద్రరావు, అనిత, రత్నకుమారి, పి.కృష్ణమూర్తి, టి.గోపాలకృష్ణ, అనకాపల్లి జిల్లా ప్రెసిడెంట్ రవి, ఏపీ ఎన్‌జీజీవో నేతలు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467